
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు -న్యూఢిల్లీ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 199 | ది. 14-10-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 199 | Date : 14-10-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## 8 ఏళ్ల తర్వాత ఊరట..!

### జీఎస్టీ 2.0 తరువాత మరో గుడ్ న్యూస్




**న్యూఢిల్లీ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** దేశంలో ఎనిమిదేళ్ల తర్వాత తొలిసారి ధరలు తగ్గాయి. సెప్టెంబర్ నెలలో దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఎనిమిదేళ్ల కనిష్టానికి చేరి 1.54 శాతంగా నమోదైంది. ఆర్బీఐ తీసుకుంటున్న చర్యలు ఫలించడంతో ద్రవ్యోల్బణం బాగా తగ్గుతోంది. ఆగస్టు నెలలో ఇది 2.07గా ఉండగా.. సెప్టెంబర్ నాటికి 1.54 శాతానికి తగ్గింది. మరోవైపు జీఎస్టీ సంస్కరణల కారణంగా తగ్గిన రేట్లు కూడా దీనికి కారణంగా కనిపిస్తున్నాయి. 2017 జూన్ లో ద్రవ్యోల్బణం 1.7 శాతంగా నమోదైంది. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ పోయింది. దీన్ని అదుపు చేసేందుకు కేంద్రం, ఆర్బీఐ ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం కనిపించలేదు. ఎట్టకేలకు సెప్టెంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 1.54 శాతంగా నమోదైనట్లు ప్రభుత్వం ఇవాళ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వినియోగదారుల ధరల సూచీలో సగం ఆక్రమించే ఆహార ద్రవ్యోల్బణం మైనస్ 2.28 శాతానికి చేరింది. ఆగస్టులో ఇది మైనస్ 0.69 శాతంగా ఉంది. అలాగే కూరగాయల ధరలు కూడా బాగా తగ్గాయి. ఆగస్టులో 15.92 శాతం తగ్గిన కూరగాయల ధరలు.. సెప్టెంబర్ లో 21.38 శాతం తగ్గాయి. దీంతో ద్రవ్యోల్బణం బాగా తగ్గినట్లు తెలుస్తోంది. తాజాగా ఆర్బీఐ కీలక వడ్డీ రేట్లను సవరించకుండా స్థిరంగా ఉంచుతోంది. ప్రస్తుత సానుకూల ద్రవ్యోల్బణ వాతావరణం వృద్ధిని ప్రోత్సహించడానికి మరిన్ని వడ్డీ రేట్ల కోతలకు అవకాశం కల్పిస్తుందని ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ ప్రకటించింది. తాజా పరిణామాల నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఈ ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం అంచనాలను 3.1 శాతం నుంచి 2.6 శాతానికి సవరించింది. అలాగే త్రైమాసిక అంచనాలు Q2 మరియు Q3లో 1.8 శాతం నుండి Q4లో 4 శాతానికి ఉన్నాయి. దీనిపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. గత కొన్ని నెలల్లో ఆహార ధరలు గణనీయంగా తగ్గడం, జీఎస్టీ రేట్ల కోత కారణంగా మొత్తం ద్రవ్యోల్బణ దృక్పథం మరింత సానుకూలంగా మారిందని తెలిపారు. అయితే, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు , సుంకాల సంబంధిత వాణిజ్య అంతరాయాలు ద్రవ్యోల్బణ దృక్పథానికి ప్రమాదాలుగా ఉన్నాయని తెలిపారు.

# రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభం

- రైతుల ఇబ్బందులు పోగొట్టి రెట్టింపు గౌరవం వచ్చేలా చేస్తాం
- రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం
- రైతు సమస్యల పరిష్కార బాధ్యతను పెమ్మసాని, నారాయణ, శ్రావణ్ కుమార్‌లకు అప్పజెప్పిన ముఖ్యమంత్రి



**అమరావతి, అక్టోబరు 13 (వార్తాప్రభ) :** రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జీ౦7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం ఉదయం 9.55 గంటలకు సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ-స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివృద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు.



**రాజధాని పోరాటంలో జోలె పట్టాను..** "రాజధాని కోసం అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు...గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు. రైతుల ఉద్యమానికి మద్ధతుగా నేను కూడా జోలె పట్టాను...ఉద్యమానికి అండగా నిలిచాను. కష్టాలు మరిచిపోవద్దు... రైతులు చేసిన త్యాగాల ఫలితాలను రైతులే అనుభవించాలి.. నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఫేజ్-1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు. భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు. రాజధాని ఎడారి అన్నారు... వేశ్యల రాజధాని అన్నారు. ఎంతో అపహాస్యం చేశారు. రైతులకు రెట్టింపు గౌరవం దక్కేలా... రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడదంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరం. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రారంభం కావాలి. అమరావతి అభివృద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం... విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చీల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం. రాజధాని అభివృద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. అమరావతి రైతులను మరిచేదే లేదు. త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతా. అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందాం." అని సీఎం చెప్పారు.

**రాజధాని రైతుల సమస్యల పరిష్కార బాధ్యత ఆ ముగ్గురిదే..** "రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం. రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. అప్పటికీ ఇంకా పరిష్కారం కాని సమస్యలేమైనా ఉంటే నేను బాధ్యత తీసుకుంటాను. హైటెక్ సిటీ నిర్మాణం మొదలు పెట్టే నాటికి అక్కడ ఎకరం రూ.లక్ష ఉండేది...ఇప్పుడు రూ.177 కోట్లకు చేరింది. అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నాం... విమర్శలు చేసే వారంతా ఈ విషయాన్ని గమనించాలి. ఒకసారి జరిగిన తప్పుకు రైతులతో పాటు రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. పవన్ కళ్యాణ్, బీజేపీలతో కలిసి ముందుకెళ్తున్నాం. విశాఖ కూడా అద్భుతంగా అభివృద్ధి అవుతోంది. దేశానికి వచ్చిన అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోంది. నా ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసమే... వారి భవిష్యత్ కోసమే' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సమయాన్ని నిర్దేశించుకుని నిర్మాణాలు పూర్తి చేయాలి

- వీలైనంత వర్క్ ఫోర్స్ పెట్టండి... మిషనరీని తీసుకురండి
- సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని నిర్మాణాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సీఆర్డీఏ భవనం ప్రారంభం అనంతరం ప్రతిఫ్లోరును పరిశీలించిన సీఎం



**అమరావతి,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** రాజధాని నిర్మాణాల పూర్తికి సమయాన్ని నిర్దేశించుకుని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీఆర్డీఏ భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు ప్రతి ఫ్లోర్‌ను పరిశీలించారు. ఏ అంతస్తుల్లో ఏయే కార్యాలయాలు ఏర్పాటు చేశారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత సీఆర్డీఏ భవనంలో రాజధాని నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి సమీక్షించారు. పనులు ప్రారంభించిన చోట నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం ఆరా తీశారు. పనులకు ఎలాంటి ఇబ్బంది కలగని విధంగా నిర్మాణాల వద్ద మౌలిక సదుపాయాలను కల్పించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.."ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనులకు ఏమైనా ఇబ్బందులు వచ్చినా... వర్షాకాలం పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయిలో పనులు పరుగులు పెట్టించాలి. ఆర్థిక పరమైన ఇబ్బందులు లేవు. ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆర్థిక శాఖకు కూడా చెబుతాను." అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్షలో కేంద్ర మంత్రి పెమ్మసాని, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాస్, మున్సిపల్ శాఖ, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయవాడలో రోడ్ సేఫ్టీపై హోం మంత్రి అనిత సమీక్ష



**విజయవాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్ సేఫ్టీ ఏడీజీ కృపానంద త్రిపాఠి (ఐపిఎస్), డీఐజీ విజయరావు (ఐపిఎస్), మల్లికా గార్గ్ (ఐపిఎస్ %-% టెక్నికల్ సర్వీసెస్)తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న ట్రాఫిక్ చలానా సిస్టమ్, సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ మరియు నిర్వహణ కోసం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (AI) వినియోగంపై హోం మంత్రి అధికారులకు పలు సూచినలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి, ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

# గూగుల్ రాకతో విశాఖలో టెక్ విప్లవం..

- నాడు ఐటీ రంగానికి హైదరాబాదు మార్గదర్శిగా ఎలా నిలిపారో..
- నేడు ఏఐ డిజిటల్ టెక్ రంగాని ప్రపంచానికి చంద్రబాబు నిలుపనున్నారు..
- విశాఖకు గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు..
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....



**అమరావతి,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్ కు శుభపరిణామమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు అమరావతిలో ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ. ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేశారో, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాని మార్చనున్నారని ఆయన తెలిపారు రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారని ఆయన తెలిపారు ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించి, ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు గారు చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నాయని ఆయన తెలిపారు. విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందని ఆయన చెప్పారు. దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ అందిస్తున్నామని పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్ధవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిని 16 నెలల్లోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరింగిందని ఆయన తెలిపారు ఈ 16 నెలల్లోనే రాష్ట్రానికి 11.20 లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని ఆయన తెలిపారు గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయని యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి చంద్రబాబు తీసుకువస్తున్నారని ఆయన తెలిపారు అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని అందించాలని నైపుణ్య శిక్షణ% కేంద్రాలతో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠాన్ని చేర్చనున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకుకొచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడుతాయని ఆయన తెలిపారు హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో. అలా ఇప్పుడు గూగుల్ విశాఖపట్నం రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధి కి గేమ్ చేంజర్ గా మారనుందని ఆయన తెలిపారు. రూ 55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను నిర్మించబోతున్నట్టు ఆయన తెలిపారు ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు దీంతో సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుందని ఆయన తెలిపారు పెట్టుబడిదారులను ఆదుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదని ఆయన తెలిపారు నాడు ఐటీ రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా ఎలా నిలిపారో. నేడు ఏఐ డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శిగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలపనున్నారని పాతర్లరమేష్ తెలిపారు

# సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం



**విజయవాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు గా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ గా, నరసాపురం సబ్ కలెక్టర్ గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షించారు.


**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA**

**O.S. No. 1974/2021**

Between :-
Kammila Naga Satyanarayana ... Plaintiff
AND
Smt. Pattela Sridevi & 2 Others ... Defendants

D-1 : Smt. Pattela Sridevi W/o. Late Srinivasa Rao, D.No. 40-9-19/1, K.G.B. Duniya Apartments, Municipal Employees Colony, Near Gupta Kalyana Mandapam, Vijayawada.

D-3 : Pattela Sandhya, D/o. Late Srinivasa Rao, D.No. 40-9-19/1, K.G.B. Duniya Apartments, Municipal Employees Colony, Near Gupta Kalyana Mandapam, Vijayawada.

పై నంబరు గల దావాను వాది గారు ప్రతివాదులైన 1 and 3 వారలపై ప్రాంశరీ నోటు సొమ్ము రికవరీ నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట దాఖలు చేసినారు. సదరు ప్రతివాదులైన 1 మరియు 3 వారలు అనగా (D-1) Smt. Pattela Sridevi, W/o. Late Srinivasa Rao మరియు (D-3) Pattela Sandhya, D/o. Late Srinivasa Rao, R/o. D.No. 40-9-19/1, K.G.B. Duniya Apartments, Municipal Employees Colony, Near Gupta Kalyana Mandapam, Vijayawada వారలు శ్రీ కోర్టు వారి నోటీసులు తీసుకొనక జాప్యం చేయుచున్నారు. సదరు ప్రతివాదులైన 1 మరియు 3 వారల హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 04-11-2025న వాయిదా వేసినారు. కావున ప్రతివాదులైన 1 మరియు 3 వారలు తేది. 04-11-2025 ఉదయం గం. 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల వారి పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

**వాయిదా తేదీ : 04-11-2025**

ఇట్లు
**Mr. R.V. Rama Krishna**
**J. Dilip Kumar**
Advocates
Kaspavari Street, Governorpeta, Vijayawada-2.
Cell : 9440175910
10-10-2025

**మహారాజశ్రీ 7వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, విజయవాడ**

**O.S. నెం. 123/2023**

బాలబొమ్మ శ్రీనివాస్ ... వాది
మరియు
గొట్టుముక్కల నాగరాజు మరియు ముగ్గురు ... ప్రతివాదులు

పైన తెలిపిన దావాలో 1వ ప్రతివాది అయిన 1). గొట్టుముక్కల నాగరాజు, S/o. రామరాజు, డోర్ నెం. 43-2-64, తమ్మిన దుర్గారావు నగర్, డాబా కొట్ల వద్ద, సింగినగర్, విజయవాడ-15, 2వ ప్రతివాది అయిన గొట్టుముక్కల సునీల్ వర్మ, S/o. నాగరాజు, 43-2-64, తమ్మిన దుర్గారావు నగర్, డాబా కొట్ల వద్ద, సింగినగర్, విజయవాడ-15, 4వ ప్రతివాది అయిన వింజమూరి వెంకటేశ్వరరావు @ రాజు, S/o. ఉమా మహేశ్వరరావు, కృష్ణలంక, విజయవాడ వారల యొక్క హాజరు నిమిత్తం కోర్టు వారు కేసును ది. 23-10-2025వ తేదీకి వాయిదా వేసినారు.

కావున పైన తెలిపిన 1,2 మరియు 4వ ప్రతివాదులు సదరు తేదీన సదరు కోర్టులో ఉదయం 10-30 గంటలకు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరై సదరు కేసులో వారు తెలుపుకొనునది ఏమైనా ఉన్న యడల తెలుపు కోగలరు. అలా మీరు రాని యడల సదరు కేసులో మీరు తెలుపుకొనునది ఏమియూ లేదని భావించి, కోర్టు వారు మీ పరోక్షంలో కేసులో తీర్పు చెప్పగలరు.

**వాయిదా తేదీ : 23-10-2025**

(శ్రీ కోర్టు వారి ఆర్డరుపై ఇవ్వబడిన నోటీసు)

ఇట్లు
**ఆలూరి సుధాకరరావు**
అడ్వొకేట్, విజయవాడ.
సెల్ నెం. 9392133535
10-10-2025

# ఎంబీబీఎస్ సీటు సాధించిన కె.వి.ఆర్ తనయుడు అక్షయ్




**విస్సన్నపేట,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రానికి చెందిన కె.వి.ఆర్ ఒకేషనల్ అండ్ జూనియర్ కాలేజీ అధినేత కే వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్ ) కుమారుడు అక్షయ్ ఎంబీబీఎస్ సీటు సాధించడంతో కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులతో సంబరాలు జరుపుకున్నారు. డాక్టర్ ఎన్ టి ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో వైజాగ్ గాయత్రి మెడికల్ కళాశాల లో సీటు పొందడంతో తీపి మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థి దశలో ఓనమాలు దిద్దే సమయం నుండే క్రమశిక్షణ ఏకాగ్రత పట్టుదలతో పాటు దేవుని ఆశీస్సులు తోడైతే ఎలాంటి అవాంతరాలు లేకుండా అత్యుత్తమ స్థాయికి ప్రతి ఒక్కరూ ఎదగవచ్చు అన్నారు.

# నకిలీ బ్యాండ్ తయారీ దోషులను శిక్షించాలి

–విసన్నపేట మండల వైసిపి



**విస్సన్నపేట,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు సారధ్యంలో తిరువూరులో నిర్వహించే నియోజకవర్గ స్థాయి కార్యక్రమానికి మహిళలతో వెళ్లడం జరిగింది. జడివానను సైతం లెక్కచేయకుండా పలువురు మహిళలతో పాటు జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్.వి కుటుంబరావు తదితరులు పాల్గొనడం జరిగింది. మహిళలతో నిండిన ఆటోల ర్యాలీని మండల పార్టీ అధ్యక్షులు జండా ఊపి ప్రారంభించారు.

# కల్తీ మద్యంపై కొనసాగుతున్న మహిళల ఉద్యమ పోరు



**తిరువూరు,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పిలుపుమేరకు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన వైసిపి మహిళ నాయకులు వర్షం సైతం లెక్కచేయకుండా పోలీసు వారు ఎన్ని ఆంక్షలుపెట్టిన పార్టీ కార్యాలయం నుండి మండల ఆఫీస్ రోడ్డు నుండి బోసు బొమ్మ సెంటర్ మీదుగా ఎక్సైజ్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ కొనసాగిందిప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అరికట్టాలి కల్తీ మద్యాన్ని అంటూ నినాదాలు చేశారు కల్తీ మద్యం తాగి అమాయక ప్రజలు నష్టపోతున్నారు తక్షణమే కల్తీ మద్యం తయారుదారులపై కఠిన చర్య తీసుకోవాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వైసీపీ మహిళా విభాగం

# పట్టు వస్త్రాలు అందించిన ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు( బుడ్డయ్య)



**విస్సన్నపేట,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** విజయవాడ ఉత్సవ్ సంబరాలు ఘనంగా జరిగిన సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివ నాథ్ ( చిన్ని) తిరువూరు నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాసరావు మరియు విజయవాడ దుర్గమ్మ గుడి దేవస్థానం చైర్మెన్ బొర్రా గాంధీ లకు సగంధాది పరిమళాలు వెదజల్లే పట్టువస్త్రాలతో ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఘనంగా సన్మానించారు. నర్సాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కార్తీక మాసం లో జరిగే డివిజన్ స్థాయి 9 మండలాల పాఠశాలల ఆటల పోటీలకు సంబంధించి ప్లే గ్రౌండ్ పనులు తిథి దశకు వచ్చాయని ఎంపీ కు తెలియజేయడం జరిగింది అని బుడ్డయ్య మీడియాకు తెలియజేశారు.

# ఘనంగా శ్రావణి దుర్గా ఆలయం వద్ద అన్న వితరణ



**కిర్లంపూడి,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామ శివారు ప్రత్తిపాడు వెళ్ళే రోడ్డులో కొలువైన శ్రావణి దుర్గా అమ్మవారి ఆలయం ఆవరణలో సోమవారం భారీ అన్న దానం నిర్వహించారు.దేవి నవరాత్రుల ముగింపు పురస్కరించు కొని గుడి నిర్మాణ దాతలుచిట్టిబోయిన సూర్యనారాయణ, తలుపులమ్మ దంపతులు,కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈఅన్నదానం కార్యక్రమంలో కిర్లంపూడి, చిల్లంగి, వేలంక, జగపతినగరం, సింహాద్రిపురం, ప్రత్తిపాడు తదితర గ్రామాల నుండి గ్రామస్తులు అధిక సంఖ్యలోమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లాయర్ రామకృష్ణ మృతి పార్టీకి తీరని లోటు

## –మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

● లాయర్ రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**జి.కొండూరు,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ జి.కొండూరు మండల మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నేత, న్యాయవాది, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ పజ్జూరు రామకృష్ణ (64) మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.జి.కొండూరు గ్రామానికి చెందిన పజ్జూరు రామకృష్ణ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం జి.కొండూరుకు విచ్చేసి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లాయర్ రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**పజ్జూరు లక్ష్మీ తిరుపతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే..** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పజ్జూరు లక్ష్మీ తిరుపతమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సోమవారం పరామర్శించారు. టీడీపీ నేత పజ్జూరు శ్రీనివాసరావు (మీ సేవ శ్రీను)కు ఆమె బంధువు.ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వెంట ఎన్డీఏ కూటమి నేతలు,కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజాల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా అభిమాని కాళ్ళ దొంగబాబు

## -కాళ్ళ దొంగబాబు విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కిర్లంపూడి,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** ప్రజాభిమాని స్వర్గీయ కాళ్ళ దొంగబాబు ప్రజా హృదయాలలో చిరస్మరణీయుడని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఏర్పాటు చేసిన కాళ్ళ దొంగబాబు విగ్రహాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబం సమేతంగా హాజరై దొంగబాబు విగ్రహన్ని ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. కిర్లంపూడి సొసైటీ అధ్యక్షులు కుర్ల చినబాబు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ మెంబర్ చదరం చంటిబాబు,టీడీపీ నాయకులు తూము కుమార్,జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలతా రాంబాబు,పర్యవేక్షణలో కాళ్ల దొంగబాబు,కుమారులు కాళ్ల వెంకటేష్, కాళ్ల భద్రాచలం, కాళ్ల చంటి,కాళ్ల దుర్గాప్రసాద్, కాళ్ల గోవిందరాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చిల్లంగి,కిర్లంపూడి జగపతినగరం, గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఘనత ప్రజా అభిమాని కాళ్ళ దొంగబాబుకే దక్కుతుందన్నారు. దొంగబాబు లేని లోటు మూడు గ్రామాల ప్రజలకే కాకుండా వ్యక్తిగతంగా నాకు తీరని లోటన్నారు.దొంగ బాబు విగ్రహ ఆవిష్కరణ పురస్కరించుకొని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జిల్లా టిడిపి అధ్యక్షుడు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్,జ్యోతుల నవీన్ కుమార్ సొంత ఖర్చులతో సుమారు పదివేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, కిర్లంపూడి ఎంపిపి తోట రవి, కిర్లంపూడి మండలం టిడిపి అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ,తోట వరుణ్,గొడే బాల,మూరా సత్తిబాబు,మదిరెడ్డి సూరిబాబు,ఆళ్ల శ్రీమన్నారాయణ,ఆళ్ల నానాజీ,మద్దాల మణికంఠస్వామి,అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కిర్లంపూడి, చిల్లంగి,జగపతినగరం గ్రామాలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు దొంగబాబు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులు 14 మంది చేరిక



**పెడన,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** మెగా డి ఎస్ సి రిక్రూట్మెంట్ లో భాగంగా సోమవారం నాడు పెడన మండలం లో 14 మంది నూతన ఉపాధ్యాయులు చేరిక. మెగా డి ఎస్ సి రిక్రూట్మెంట్ లో భాగంగా ఈ రోజు పెడన లో 14 మంది నూతన ఉపాధ్యాయులు చేరినట్లు మండల విద్యాశాఖ అధికారి 1 సలోమి తెలిపారు.మెగా డిఎస్ సి కి ఎంపికైన ఉపాధ్యాయులు ఈ నెల 9 10 తేదీలలో జరిగిన కౌన్సిలింగ్ ద్వారా వారికి కేటాయించిన పాఠశాలల్లో సోమవారం జాయిన్ అవ్వాలి అన్న జిల్లా విద్యా శాఖ వారి ఉత్తర్వుల మేరకు పెడన లోని జిల్లా పరిషత్ హైస్కూల్ చెన్నూరు లో 6 గురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుమల్లి లో 4 గురు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందమూరు లో 4 గురు జాయిన్ అయినట్లు తెలిపారు. మొత్తం మీద 6 తెలుగు ఎస్జీటీ 2 ఉర్దూ ఎస్జీటీ 1 ఇంగ్లీష్ 1 భౌతిక శాస్త్రం 2 సోషల్ 2 వ్యాయామ ఉపాధ్యాయులు పోస్టు ఉపాధ్యాయులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెన్నూరు – కె ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు పెనుమల్లి నాగేశ్వరరావు నందమూరు ఇంచార్జీ హెచ్ యం రాజేంద్రప్రసాద్ లు జాయినింగ్ అనుమతి పత్రాలను అందజేసినట్లు ఏం ఈ ఓ 2 హరనాథ్ తెలిపారు.

# శ్రీ తిరుపతమ్మ కు రెండు లక్షలు విలువ చేసే బంగారు కాసులు విరాళం..



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కీ బాపట్ల జిల్లా రేపల్లె మండలం నల్లూరిపాలెం వాస్తవ్యులు నలకుర్తి రాజేష్ బాబు దంపతులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి సుమారు రెండు లక్షల రూపాయలు విలువచేసే బంగారం కాసు లు విరాళంగా ఆలయ ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ లకు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేదపండి తులతో వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు...

# సున్నంపాడులో వైభవంగా సత్యసాయి బాబా పల్లకీ సేవ



**జి.కొండూరు,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండల పరిధి లోని సున్నంపాడు గ్రామంలో పుట్టపర్తి సత్యసాయి బాబా వారి శత జయంతి వేడుకలు ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. విజయవాడ పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి సీతారామపురం వారి సారధ్యంలో శత జయంతి వేడుకలు పెద్ద ఎత్తున జరిగాయి.శ్రీ సత్యసాయి బాబా మందిరం పుట్టపర్తి నుంచి నిర్వాహకులు శ్రీ సాయిబాబా వారి పాదుకలు తీసుకువచ్చి సున్నంపాడు గ్రామంలోని పురవీధులలో ఊరేగించారు.గ్రామం లోని స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు.ఈ సందర్భంగా గ్రామంలో భక్తులు సాంప్రదాయ బద్ధంగా స్వామివారి పల్లకి సేవకు ఘనంగా స్వాగతం పలికారు.బిందెలతో నీళ్లుపోసి, హారతులు ఇచ్చారు. అనంతరం భక్తులు స్వామి వారి పాదుకలను వారి వారి ఇళ్లలోకి తీసుకువెళ్ళి హారతు లిచ్చారు.సత్యసాయి సేవా సమితి సీతారామపురం వారు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.అలాగే గ్రామంలో దివ్యాంగులు, వృద్ధులు 23 మందికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పదాధి కారులు,గ్రామస్తులు, ఎర్రబోలు నాగేశ్వర రావు, సేవాదళ్ సభ్యులు, మహిళా భక్తులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లండన్ లో యాదవ్ సదర్ & దీపావళి 3వ వార్షికోత్సవ వేడుకలు




**లండన్/విజయవాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** యాదవ్స్ ఆర్గనైజేషన్ యూకే ఆధ్వర్యంలో యాదవ్ సదర్ మరియు దీపావళి 3వ వార్షికోత్సవ వేడుకలు 2025 అక్టోబర్ 18వ తేదీన "లండన్"లో అంగరంగ వైభవంగా జరుపనున్నట్లు యాదవ్స్ ఆర్గనైజేషన్ యూకే కోర్ కమిటీ సభ్యులు ఒక ప్రకటన లో తెలిపారు.ఈ కార్యక్రమంలో యూకేలోని యాదవ సమాజం మొత్తం పాల్గొనబోతోంది. యూకే లో ఉన్న యాదవ సోదరులు మరియు సోదరీమణులు ఐకమత్యంతో, ఆనందంతో ఈ వేడుకలను జరుపుకోడానికి సిద్ధమవుతున్నారనీ వారు పేర్కొన్నారు.యాదవ సమాజ ఐకమత్యాన్ని బలపరచడం, మన సంస్కృతి, సంప్రదాయాలను విదేశాలలో కూడా కొనసాగించడం ఈ వేడుకల లక్ష్యంగా వారు పేర్కొన్నారు.ఈ వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు, సదర్ సంప్రదాయ ప్రదర్శనలు, కుటుంబ సమావేశాలు, మరియు దీపావళి పండుగ ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయనీ వారు పేర్కొన్నారు.

# కాటమ రాజు ఆలయ అభివృద్ధికి, పునర్నిర్మాణానికి సిద్ధంగా ఉన్నాం..

● కాటమ రాజు చరిత్ర ఎంతో ఘనమైనది. ● మహిమ గల తల్లి గంగమ్మ తల్లి ● దేవస్థాన అభివృద్ధికి టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు సహకారం స్ఫూర్తి దాయకం. ● భక్తుల,దాతల సహకారం తో అభివృద్ధి పథంలో కాటమరాజు గంగమ్మ తల్లి దేవస్థానం.

● ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మ గంగరాజు యాదవ్, ఆలయ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ ల వెల్లడి.



**మార్కాపురం,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం వద్ద వందలాదిమంది భక్తుల సందోహం మధ్య స్వామి వారి దర్శనాలను చేసుకొనడమైనదని ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ ఆలయం ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ తెలియజేశారు. ఎంతో సుదూర ప్రాంతాల నుంచి ప్రతి గురు, ఆదివారాల్లో వస్తున్నటువంటి భక్తుల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యంతో పాటు భోజన వసతి గృహాన్ని కూడా ప్రజలకు అందుబాటులో తెచ్చిన సందర్భంగా నేడు వచ్చినటువంటి యాత్రికులు వందల సంఖ్యలో ఉన్నప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి వారి మొక్కులు చెల్లించుకుంటూ స్వామివారి దర్శనం చేసుకున్నారని తెలిపారు.. గిద్దలూరు నియోజకవర్గం లోని ఆది మూర్తి పల్లి వాసి హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా నివాసం ఉంటున్నటువంటి చెన్నుబోయిన శ్రీధర్ యాదవ్, మాధవి యాదవ్ దంపతులు మరియు వారి కుమారుడు స్వామివారి దర్శనం చేసుకుని తమకున్న మొక్కును 192 గ్రాముల వెండి సెటగోపమును కమిటీకి అప్పగించారని వెంటనే దానిని స్వామివారి పూజారులకు అందజేసి మొదటి సాఠగోపంతో ఆశీస్సులను శ్రీధర్ మాధవి దంపతులకు వారి బాబుకు అందజేయడం జరిగిందని వారిరువురు తెలియజేశారు. ఇప్పటికే భక్తులు ఇచ్చినటు వంటి అనేక మైనటువంటి విలువైనటువంటి వెండి అలంకరణ సామాగ్రి గుండం చర్ల కు చెందినటువంటి పూజారి కుటుంబం వద్ద మరియు మాగుటూరు గ్రామానికి చెందిన పూజారి కుటుంబం వద్ద భద్రంగా ఉందని మరియు 2019 సంవత్సరంలో పరమేశ్వరునికి సమర్పించినటువంటి వెండి నాగాభరణాన్ని చేయించి బహుకరించిన పి ఎల్ పి యాదవ్ చేతుల మీదుగా శివలింగానికి అలంకరింప చేయడమైనదన్నారు. అదేవిధంగా చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ వద్ద ఉన్నటువంటి మరికొన్ని వెండి ఆభరణాలను కూడా ఈరోజు స్వామివారికి అలంకరించడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి యాదవ, ఇతర భక్తులు తమ మొక్కులు చెల్లించుకొనడంతో పాటు స్వామివారి ఆలయ అభివృద్ధి కూడా పాటుపడడానికి సిద్ధంగా ఉన్నామని పలువురు తెలియజేశారు. ఆలయాన్ని పునర్నిర్మానం చేయడానికి సిద్ధంగా ఉన్నామని భక్తులకు తెలియజేస్తూ అన్ని ప్రాంతాల నుండి ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క యాదవ సోదరు డు భక్తులు పూర్తి స్థాయిలో సహకరించా లని చైర్మన్ తెలియ జేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఇచ్చినటు వంటి సూచనలు మేరకు ఆలయ పున ర్నిర్మాణ కార్యక్రమానికి సుమారు కోటి రూపాయల మేర భక్తుల నుండి సేకరించి ఆ శాఖ వారు కూడా ఇచ్చేటువంటి మిగతా సొమ్మును జమ చేసి ఒక రిజిస్టర్ బాడీ కమిటీ వేసి బ్యాంకులో అకౌంట్ జాయింట్ లో ఓపెన్ చేసి పారదర్శకంగా పనులను ప్రారంభించేందుకు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఆచార గ్రామాల వారిని పూజారి వంశస్తులను ఆచారాలు ఉన్నటువంటి వారిని మరియు భక్తులందరినీ కలుపుకొని వారి యొక్క సలహా మేరకు నూతన ఆలయ నిర్మాణానికి ప్రయత్నం చేద్దామని పి ఎల్ పి యాదవ్ వచ్చినటువంటి భక్తులతో తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి ఈ కాటమరాజు చరిత్ర ఎంతో ఘనమైనదని గంగమ్మ తల్లి ఎంతో మహిమగల దేవత అని ఇది ఎంతో ప్రశస్తమైనటువంటి స్థలమని కొన్ని వేల కుటుంబాల వారు కులాలకు, మతాలకు అతీతంగా కాటంరాజు స్వామి గంగమ్మ తల్లి యొక్క దీవెనల కోసం దర్శనానికి వస్తుంటారని ఆయన తెలియజేశారు. త్వరలో వివిధ ప్రాంతాల్లోని ఉత్సాహవంతులైనటువంటి భక్తుల యొక్క సహకారంతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్తు ప్రణాళిక మీద చర్చ చేస్తామని వారు తెలియజేశారు..ఎర్రగొండపాలెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరు ఎరిక్సన్ బాబు ,కమిటీ వారి అభ్యర్ధన మేరకు శ్రీ కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయం చుట్టూ ప్రాంతాల్లో సుమారు పది లక్షల వ్యయంతో 30 విద్యుత్ స్తంభాలను వేయించి వెలుతురులో నింపినటువంటి విషయాన్ని కూడా వచ్చినటువంటి భక్తులకు తెలియజేయడమైనది. అంతేకాకుండా ఇన్చార్జి చెప్పిన విధంగా ఒంగోలు ఎంపీ నిధుల నుండి సుమారు ఆరు లక్షల రూపాయల వ్యయంతో శుద్ధ జల కేంద్రాన్ని సాధిస్తామని, అంతేకాకుండా వచ్చే తిరుణాల నాటికి ఎరీక్షణ బాబు సహకారంతో సుమారు 18 లక్షల రూపాయల ఖర్చుతో ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోర్ ను కూడా అందుబాటులోకి తీసుకొని వస్తామని గుమ్మా గంగరాజు యాదవ్ తెలియజేశారు.దీనితో పాటే వారు ఇచ్చినటువంటి హామీలో భాగంగా వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల గుండా వెళుతున్నటువంటి ప్రస్తుతం ఉన్న దారిని పెద్దారవీడు మండలంలోని లేదా దోర్నాల మండలంలోని ప్రాంతాల ద్వారా నూతన దారిని ఏర్పాటు చేసేందుకు కూడా తాము శాయశక్తుల ప్రయత్నాలు చేస్తున్నామని గంగరాజు యాదవ్ పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు. నేటి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్, కమిటీ ఉపాధ్యక్షుడు రాగాల ఈశ్వర్ కుమార్ యాదవ్, రామయ్య యాదవ్,కమిటీ పెద్దలు మెట్ల చెంచయ్య యాదవ్,అల్లం శ్రీనివాస్ యాదవ్,ఎక్స్ ఆర్మీ పాముల పోలురాజు యాదవ్,శేఖర్ యాదవ్,గుమ్మా వెంకటేశ్వర్లు యాదవ్, పూజారులు పెద్దిరాజు యాదవ్, శ్రీను యాదవ్, రాజులయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వ్యక్తిగత నిధులతో బస్టాండ్ షెడ్ ఏర్పాటు





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండా ప్రాంతంలో హెూనర్ ఆక్వాంటిస్ మరియు బ్రిక్స్ స్కైవుడ్స్ సమీపంలో కొత్త బస్‌స్టాప్‌ను ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి,బార్కత్ పురా డిపో మేనేజర్ ఆర్. మంజుల తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ బస్‌స్టాప్ ఏర్పాటు వలన పరిసర ప్రాంత నివాసితులకు రవాణా సౌకర్యాలు మరింత సులభతరం కానున్నాయని,ముఖ్యంగా విద్యార్థులు,ఉద్యోగులు మరియు వృద్ధులకు ఇది ఎంతో ఉపయుక్తమవుతుందని తెలిపారు. అలాగే,బస్‌స్టాప్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం షెడ్ నిర్మాణానికి తన వ్యక్తిగత నిధులు వెచ్చిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్,బ్రిక్స్ స్కైవుడ్స్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,సెక్రెటరీ బి ఆర్ రెడ్డి,హెూనర్ ఆక్వాంటిస్ ప్రెసిడెంట్ చిదంబరం,వైస్ ప్రెసిడెంట్ సందీప్,కమ్యూనిటీ సభ్యులు నవీన్,శంకర్,సీనియర్ నాయకులు గోపి నాయక్,రాజు నాయక్,సుమన్,నరసింహ, నర్సింగ్, ప్రకాశ్,రాథోడ్, శ్రీశైలం,హెూనర్ ఆక్వాంటిస్ మరియు బ్రిక్స్ స్కైవుడ్స్ అపార్ట్మెంట్ వాసులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ సంతకం ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నిర్వహించిన ఓటు చోరి సంతకం ప్రచార సమావేశంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, టి పి సి సి ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, కావలి గణేష్, నవీన్ రెడ్డి పాల్గొని అనంతరం సంతకాల సేకరణ లో భాగంగా బొంగునూరి కిషోర్ రెడ్డి తో పాటు నియోజకవర్గం ప్రజలు,నాయకులు, కార్యకర్తలు సంతకాలు చేశారు.

## అన్నీ అక్రమాలే...అవకతవకలే, సంఘం చెల్లదు

**చిత్తారమ్మ విచారణలో జికోఅ వెంకట్ రెడ్డి వెల్లడి.**

**కూకట్ పల్లి,అక్టోబర్ 13(వార్తాప్రభ):**చిత్తారమ్మ డబుల్ బెడ్ రూమ్ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంఘం చెల్లదని, ఇందులో జరిగిన బయటపెడతానని, అవకతవకలన్నీ ప్రతీ పైసాకు లెక్క చెప్పాల్సిన అవసరం ఉందని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలకు పోలీసుకు సిఫారసు చేస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ జిల్లా అధికారి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం ఉదయం ఆయన అధికారుల బృందంతో బాలానగర్ డివిజన్ లోని చిత్తారమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయానికి వెళ్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన ప్రతీ లబ్ధిదారుడిని అందరు సమక్షంలోనే విధిగా అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 మందికి చిత్తారమ్మ బస్తీలో అప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వడం జరిగిందని, లబ్ధిదారులంతా మహిళలే అన్నారు. కానీ ఇక్కడ ఏర్పడిన సంఘంలో లబ్ధిదారుల భర్తలు సభ్యులుగా ఉండటం ఎంతో ఆశ్చర్యానికి గురయ్యానని, ఇది సరికాదని స్పష్టం చేశారు. ఇక్కడి విషయాలను అన్నింటిని స్పష్టంగా పరిశీలించడం జరిగిందని, ఇది అంతా తూచ్ అని, చట్ట విరుద్ధమని అన్నారు. దీపావళి పండగ తర్వాత కొత్తగా కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిత్తారమ్మ డబుల్ బెడ్ రూం ఇళ్లలో అనేక సమస్యలు ఉన్నాయని ఎవరూ పట్టించుకోవడం లేదని చెప్పారు. తాజ్ బేకరి ఏర్పాటు చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభ్యులు ఎవరికీ తెలియకుండా దొంగ చాటుగా తీర్మానం చేసి ఏర్పాటు చేశారని తీవ్రంగా విమర్శించారు. తాజ్ బేకరిని అమ్ముకున్నారని ఆరోపించారు. హైడ్రా అధికారులకు చెప్పి తాజ్ బేకరిని తొలగించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇళు సముదాయంలో షట్టర్లు కేటాయింపు, లిఫ్ట్ మెయింటైనెన్స్ పట్ల జరిగిన ఒప్పందాలను బయట పెట్టాలని కోరారు. 2020 నుండి ఇప్పటి వరకు ఎన్నికలు జరగలేదని చెప్పారు. అక్రమంగా ఏర్పాటు చేసిన సంఘంలో అన్నీ అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు. సెల్లార్ లో విపరీతమైన దోమలు, పంది కొక్కలు తాండవం చేస్తూ వాహనాల వైర్లను కొరికి వేస్తున్నాయని చెప్పారు. తాజ్ బేకరికి ఇచిన బాత్ రూమ్లను అపరిశుభ్రంగా ఉంచడం స్థానికంగా రోగాలకు దారి తీస్తున్నాయని చెప్పారు.



# అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసు కోండి

● శాసనసభ్యులు అరికపూడి గాంధీ





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి మాదాపూం ,మియాపూర్,హఫీజ్ పేట్,చందానగర్,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన మంజూరైన 186 మంది లబ్ధిదారులకు 1,86,21,576/- ఒక కోటి ఎనభై ఆరు లక్షల ఇరవై ఒక వేల ఐదు వందల డెబ్బై ఆరు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 20 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని,పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని పిఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు.నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఏసీ చైర్మన్ గాంధీ కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,నాయకులు,కార్యకర్తలు,మరియు లబ్ధిదారులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'ఫ్లాగ్ డే'!!

● "డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర" అంశంపై వ్యాసరచన పోటీలు ● దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు అమరం ● రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)**పోలీసు శాఖ ఆధ్వర్యంలో రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో "ఫ్లాగ్ డే" ఘనంగా నిర్వహించినట్లు ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర" అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రకటనలో వివరాలను వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28వ తేదీలోగా (తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో) (ఆరవ తరగతి నుండి పీజీ వరకు అర్హులు) సమర్పించాలని సూచించారు. కచ్చితంగా హ్యాండ్ రైటింగ్ ద్వారా 500పదాలకు మించకుండా రాసిన వ్యాసాన్ని పిడిఎఫ్ ఫార్మాట్లో సూచించబడిన ఆన్లైన్ అప్లికేషన్లో అప్లోడ్ చేసి సబ్మిట్ చేయాలి అని సూచించారు. మొదటి మూడు ఉత్తమ వ్యాసాల విజేతలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

# నో లేట్ ఫీజ్!!

- అడ్మిషన్ ఫీజు లాస్ట్ డేట్ 15 అక్టోబర్
- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫర్ వినియోగించుకోండి
- యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్బారావు




**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)** అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరములో అడ్మిషన్ పొందదలిచే విద్యార్థులు అక్టోబర్ 15వ తేదీ లోపు ఎలాంటి లేట్ ఫీజు చెల్లించకుండా అడ్మిషన్ ఫీజు చెల్లించే అవకాశాన్ని వినియోగించుకోండి అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్బారావు ప్రకటనలో వివరాలను తెలియజేశారు. ఇంటర్మీడియట్, ఐటిఐ, ఓపెన్ ఇంటర్మీడియట్, డిప్లమా, టెన్ ప్లస్ టూ పూర్తి చేసిన వారు నేరుగా అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు. ఫీజు మీసేవ, ఆన్లైన్ కేంద్రాలలో చెల్లించాలని సూచించారు. ఇతర వివరాల కోసం 7382929655 నెంబరులో సంప్రదించాలని కోరారు. ఆసక్తి గలవారు సదావకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్, కోఆర్డినేటర్ ప్రకటనలో కోరారు.

# హిందూ వాహిని ఓం జెండా పదవ వార్షికోత్సవం









**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13, (వార్తాప్రభ) :** గాజులరామారం లో భక్తి, దేశభక్తి, ధర్మస్ఫూర్తులతో హిందూవాహిని ఆధ్వర్యంలో ఓం జెండా జండా పదవ వార్షికోత్సవ మహెూత్సవం ఆదివారం మల్లారెడ్డి నగర్ చౌరస్తా దగ్గర ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హిందు వాహిని రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల రాజన్న గాజులరామారం మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, జగద్గిరిగుట్ట సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందు వాహిని రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ...ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వహణ కమిటీ సభ్యులు మల్లారెడ్డి నగర్ ఉపాధ్యక్షులు శివరాజ్, డి. శ్రీనివాస్, శివానంద్ లీగల్ అడ్వైసర్,అధ్యక్షులు పద్మగిరి, ఉపాధ్యక్షులు ఓంకార్ రెడ్డి, కార్యదర్శులు కృష్ణారెడ్డి, సుబ్బిరామిరెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, తెలంగాణ సాయి, సందీప్, శ్రీకాంత్ ని అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగమైన మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది, కూచిపూడి కళాకారులు, కాలనీ సభ్యులందరికీ నిర్వహణ కమిటీ కి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులరామారంలోని హిందూ సంఘాల పెద్దలు కళ్యాణ్, జర్నలిస్ట్ సుగ్రీవుడు, పాండు, శంకర్ నాయుడు, ప్రభాకర్,మురళి, శ్రీనివాస్, జగదీశ్, ప్రతాప్,చారీ,జగదీష్, శేషు, వినోద్, కిరణ్, తిరుపతి రెడ్డి, విక్రమ్,శ్రీదేవి పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనపై కూనంనేని ప్రత్యేక దృష్టి

**- మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణాలకు రూ.20 లక్షలు మంజూరు**

**- సుజాతనగర్ కేంద్రంలో చేపట్టనున్న నిర్మాణాలు**

**- త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం : ఎమ్మెల్యే కూనంనేని**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలికవసతుల కల్పనపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుండగా, అనేక అభివృద్ధిపనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా సుజాతనగర్ మండల కేంద్రంలో మరుగుదొడ్లు, బస్ షెల్టర్, వేపలగడ్డలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 10లక్షలు, సుజాతనగర్ మండల కేంద్రం, వేపలగడ్డ గ్రామ సెంటర్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి వివక్ష ఉండబోదని, నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన అవసరాలు గుర్తించి ఇప్పటికె ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందించామని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## అక్టోబర్ 18 నాటి "రాష్ట్ర బంద్" కు యాదవ సంఘాల సంపూర్ణ మద్దతు..

**హైదరాబాద్, అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే కు నిరసనగా బీసీ జేఏసీ ఈ నెల 18న పిలుపునిచ్చిన "రాష్ట్ర బంద్"కు పలు యాదవ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ బంద్ లో కులాలు, సంఘాలు, రాజకీయ పార్టీలకతీతంగా బీసీలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యశ్వంత్ రాజ్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.మహేందర్ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్యుతా యాదవ్, యాదవ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నోముల సైదులు యాదవ్, విజయ్ కుమార్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ తదితరులు సంయుక్త ప్రకటనలో తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే అన్యాయం. అవమానకరం, ఇది బీసీల నోటికాడి మద్దును లాక్కోవడమేనని ఆందోళనకరం. "రాష్ట్ర బంద్" బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులకు చెంపపెట్టుగా మారనుందని తెలిపారు. బీసీ జేఏసీ నిరసన కార్యక్రమాలకు సంఘీభావంగా యాదవ సంఘాలు పాల్గొంటాయని స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. . తొలిరోజు 10 నామినేషన్లు




**జూబ్లీహిల్స్, అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక సందడి మొదలైంది. సోమవారం నామినేషన్లకు తొలిరోజు కావడంతో ఔత్సాహిక అభ్యర్థులు నామినేషన్లు వేశారు.తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి.నామినేషన్ వేసిన వారిలో ఇద్దరు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు ఉండగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. తెలంగాణా పునర్నిర్మాణ సమితి తరపున పూస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయగా,నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ వేశారు.స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్ తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.షెడ్యూల్ ప్రకారం 2025, అక్టోబర్ 13వ తేదీన నోటిఫికేషన్ రిలీజ్ చేశారు రిటర్నింగ్ అధికారి. షేక్ పేట్ ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా ప్రారంభం అయ్యింది. అక్టోబర్ 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 22వ తేదీన దాఖలైన నామినేషన్ పరిశీలన ఉంటుంది. 24వ తేదీ వరకు నామినేషన్ విత్ డ్రా.. ఉపసంహరణకు గడువు ఉంది.జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయిన రోజునే.. సోమవారం ఫస్ట్ నామినేషన్ దాఖలు అయ్యింది. సిలివేరు శ్రీకాంత్ అనే వ్యక్తి రెండు సెట్ల నామినేషన్ పత్రాల దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నాడు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు సిలివేరు శ్రీకాంత్.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి యువ నేత నవీన్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నుంచి మాగంటి సునీత ఫైనల్ అయ్యారు. బీజేపీ అభ్యర్థి ఎవరు అనేది ఇంకా ఫైనల్ కాలేదు. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గోపీనాథ్ భార్య సునీత బరిలోకి దిగుతున్నారు.

## పమాదవశాత్తు ప్లాస్టిక్ పరిశ్రమలో వ్యక్తి మృతి



**దుండిగల్, అక్టోబర్ 13, (వార్తాప్రభ) :** మిషన్ మీద పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ గురుమూర్తి నగర్ కు చెందిన సిరిగారి శ్రీధర్ (43) బహదూర్ పల్లి లోని టెక్ మహీంద్రా ఎదురుగా ఓ ప్లాస్టిక్ సంస్థను నిర్వహిస్తున్నాడు. అతనికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. రోజులాగే సోమవారం ప్లాస్టిక్ కంపెనీలో మిషన్ దగ్గర పనిచేస్తుండగా మిషన్ మీద పడి తీవ్ర గాయాల పాలు అయ్యాడు. నోరు, చెవుల నుండి తీవ్ర రక్త స్రావం కలగడంతో చికిత్స నిమిత్తం అతనిని వెంటనే సూరారంలోని మాల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు తెలిపారు. పోస్ట్ మార్టం నిమిత్తం మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న సీఐ పి.సతీష్ తెలిపారు

# ఎడిటోరియల్

## రాజెవరో మంత్రెవరో.... వైసీపీలో హాట్ డిస్కషన్ !

వైసీపీలో ఎన్నికలలో ఓటమి తరువాత మార్పు ఏమైనా ఉందా అంటే పెద్దగా కనిపించడం లేదు అని అంటున్నారు. చూస్తుండగానే పదహారు నెలలు ఇట్టే గడచిపోయాయి. అధికార కూటమి ప్రభుత్వం ఈ మధ్యలో అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో ప్రజలకు నచ్చినవి ఉన్నవి, లేక ఆలోచిస్తున్నవీ ఉన్నాయి. అయినా విపక్షంగా వైసీపీ మాత్రం తమకేమీ పట్టనట్లుగానే ఉంది అని అంటున్నారు. ఆ పార్టీలో అత్యధిక శాతం నేతలు అయితే మౌన ముద్రంలోనే ఉండిపోతున్నారు. పార్టీ తరఫున అనేక పదవులు ఇచ్చినా కూడా చడీ చప్పుడు చేయడం లేదు, భారీ మెజారిటీతో కూటమి గెలిచింది. చూస్తే ఇంకా మూడున్నరేళ్ళకు పైగా అధికారం కూటమి చేతిలో ఉంది, ఏమి అంటే ఏ ఏమి వస్తుందో అన్న ముందు జాగ్రత్త కలిగిన నేతలే ఎక్కువగా ఉన్నారని అంటున్నారు.వైసీపీ మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంచార్జిలను నియమించింది. అయితే వారి వీక్ గా ఉన్నారా లేక బలవంతులా అన్నది అయితే ఆలోచించలేదు. పార్టీ కార్యక్రమాలు సాగాలి అంటే నాయకులు ఉండాలి కదా అన్న తీరులోనే నియమించింది అదే సమయంలో ఎన్నికల ముందు చేసి ప్రయోగాలకు స్వస్తి చెప్పింది. ఏ జిల్లాకు చెందిన వారిని అక్కడే ఉంచింది. అలాగే సొంత నియోజకవర్గానికి చెందిన నాయకులను అక్కడే ఇంచార్జిలను చేసింది. ఒక విధంగా వారికి వెసులుబాటు ఇచ్చినట్లే అని అంటున్నారు.అయితే వైసీపీ ఇంచార్జిల పెర్ఫార్మెన్స్ విషయంలో అధినాయకత్వం వద్ద నివేదికలు కూడా ఉన్నాయని అంటున్నారు. వారి పనితీరున్ ఎప్పటికపుడు బేరీజు వేసుకుంటూ అధినాయకత్వం వారికి హెచ్చరిస్తూ వస్తోంది అని చెబుతున్నారు. అదే సమయంలో అనేక నియోజకవర్గాలలో ఇంచార్జిల నియామకం మీద క్యాడర్ లో అయితే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది అని అంటున్నారు. ఎందుకంటే వీరే గతంలో ఎమ్మెల్యేలుగా వ్యవహరించారు. అధికారంలో ఉన్నపుడు ఎవరికీ పెద్దగా కనిపించకుండా ఎవరికీ ఏ రకమైన సాయం చేయకుండా తన కోటరీకి మాత్రమే మేలు చేసి తమ వారితోనే అంతా అన్నట్లుగా వ్యవహరించారు అన్న బాధ అయితే క్యాడర్ లో ఉంది. దాంతో వారిని మార్చాలని కోరుతున్న విన్నపాలూ హై కమాండ్ వద్ద ఉన్నాయట.అయితే ఎన్నికలకు ఇంకా చాలా దూరం ఉంది, ఇప్పటి నుంచే వేలు పెట్టి రిపేర్లు మొదలెడితే ఉన్న వారిని మార్చేస్తే లేని పోని తలకాయ నొప్పులు వస్తాయని అధినాయకత్వం ఆలోచిస్తోంది అని అంటున్నారు. అంతే కాదు ఎమ్మెల్యే స్థాయి నాయకులు కావడం జనంలో అంతో ఇంతో పలుకుబడి ఉన్న వారు కావడం యావత్తు నియోజకవర్గానికి తెలిసిన వారు కావడంతో పాత వారిని మార్చేసి సడెన్ గా కొత్త వారిని తెస్తే కనుక అది అసలుకే ఎసరు తెస్తుంది అన్న ఆలోచనలు కూడా ఉన్నాయని అంటున్నారు. అంతే కాదు ఇది కూటమిని మంచి చాన్స్ ఇచ్చినట్లుగా ఉంటుందని కూడా ఆలోచిస్తోంది అని అంటున్నారు. అందుకే ఎవరినీ కదపకుండా దిశా నిర్దేశం మాత్రమే చేస్తూ వస్తోంది అని అంటున్నారు.

# అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న

## కళ్ళే లలిత వీధిలో 47నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం..



విజయవాడ పశ్చిమ అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)అన్నీ దానాలలోకెల్లా అన్నదానం మిన్న అనే సూక్తిని తూ చా ..తప్పకుండా పాటిస్తూ... సింగ్ నగర్కళ్ళే లలిత వీధిలో 47నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం నిర్వహిస్తున్నామని కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో ఆదివారం పేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి ,జయదుర్గ,మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 47నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టి, ప్రజల ప్రాణాలు కాపాడాలని మాజి మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో...........

# విజయవాడ భవానీపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ దగ్గర నిరసన కార్యక్రమం

**● ఎక్సైజ్ ఆధికారి గోపాల కృష్ణ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైసిపి నాయకులతో కలిసి అందజేసిన మాజీ మంత్రి వెలంపల్లి ● కల్తీ మద్యం కేసు సిబిఐ కి అప్పగించాలి ● ఈ కల్తీ మద్యం తాగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంత మంది చనిపోయారో ఈ కూటమి ప్రభుత్వమే చెప్పాలి ● విజయవాడ విద్యాధరపురం శ్రీనివాస వైన్స్ లో కల్తీ మద్యం దొరికితే చర్యలు శూన్యం ● ఆనాడు నందమూరి తారక రామారావు గారు మద్యపాన నిషేధం చేయాలనీ పోరాటం చేశారు ● ఈనాడు చంద్రబాబు మద్యం ఏరులై పారే విధంగా కల్తీ మద్యాన్ని ప్రజలకు అందించి డబ్బు సంపాదించుకుంటున్నారు**






విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి) మాజీ మంత్రి వెలంపల్లి ఆధ్వర్యంలో జరిగిన కల్తీ మద్యం వ్యతిరేక నిరసన ప్రదర్శనలో ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి షేక్ ఆసిఫ్, వైసిపి పశ్చిమ కార్పొరేటర్లు, మహిళలు, వైసిపి శ్రేణులు,పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. స్థానిక భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీ లోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట సోమవారం నాడు మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని, నకిలీ మద్యం దందా పై సీబీఐతో దర్యాప్తు జరపాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం ఎక్సైజ్ అధికారి గోపాల కృష్ణ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం వైసిపి నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ కల్తీ మద్యం కేసు సిబిఐ కి అప్పగించాలన్నారు. ఈ కల్తీ మద్యం తాగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంత మంది చనిపోయారో ఈ కూటమి ప్రభుత్వం చెప్పాలన్నారు. విజయవాడ విద్యాధరపురంలోని శ్రీనివాస వైన్స్ లో కల్తీ మద్యం దొరికితే చర్యలు శూన్యమన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని అరికట్టాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో అన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ల దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు మద్యపాన నిషేధం చేయాలనీ పోరాటం చేశారని, ఈనాడు చంద్రబాబు మద్యం ఏరులై పారే విధంగా కల్తీ మద్యాన్ని ప్రజలకు అందించి డబ్బు సంపాదించుకుంటున్నారన్నారు. కల్తీ మద్యానికి కీలక సూత్రధారి తెలుగుదేశం పార్టీకి చెందిన జయ చంద్రారెడ్డి అన్నారు. ఎంత డబ్బు తీసుకొని జయ చంద్ర రెడ్డికి టికెట్ ఇచ్చారో తెలుగుదేశం పార్టీ చెప్పాలన్నారు. కుటీర పరిశ్రమలు తెస్తాం అని చెప్పిన కూటమి పార్టీ ల పెద్ద మనుషులు వైన్ షాప్ వెనకాల బార్ షాప్ వెనకాల కల్తీ మద్యం తయారు చేసే పరిశ్రమలు తెచ్చారన్నారు. గత ప్రభుత్వంలో బెల్ట్ షాపులు మూపించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి గారిదన్నారు. ఇప్పుడు ఉన్న ఈ కూటమి ప్రభుత్వం లో ప్రతి చిల్లర కొట్టులో, ప్రతి బడ్డీ కొట్టులో మద్యం అమ్మకాలు జరుపుతున్నారన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో శ్రీనివాస వైన్స్ లో కల్తీ మద్యం దొరికితే ఇప్పటివరకు వైన్స్ మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో అన్నీ వైన్ షాపులు గత ప్రభుత్వం లాగే ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేసారు. అప్పుడే ఇలాంటి కల్తీ మద్యాన్ని అరికట్టగలమన్నారు. కల్తీ మద్యం కేసులో ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ప్రజల్లో అవగాహన తెచ్చి ఈ కల్తీ మద్యాన్ని ఆరికట్టే విధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అసిఫ్, వైసిపి పశ్చిమ కార్పొరేటర్లు, మహిళలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వైసిపి శ్రేణులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వించిపేట ప్రజలకు రైతుబజారుని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్-జి.కోటేశ్వరరావు




విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)వించిపేట ప్రజలకు అందుబాటులోకి రైతుబజారుని తీసుకోని రావాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ 49,50,54 మరియు 55వ డివిజన్ల ఆధ్వర్యంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య అధ్యక్షతన 174 , 186 సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కామ్రేడ్ జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భముగా కోటేశ్వరరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే పాతబస్తీ, వించిపేట ప్రాతంలోని ప్రజలకు అందుబాటులో సరసమైన ధరలకు తాజా కూరగాయలు అందించేందుకు 2017 లో అప్పటి నగరపాలక సంస్థ పాలక పక్షం వారు 40 లక్షల అంచనా వ్యయంతో జి1 ప్రాతిపదికన మొదటి అంతస్థు , సేవ కేంద్రానికి, గ్రౌండ్ ఫ్లోర్ రైతు బజార్ కు నిర్మాణానికి శంకుస్థాపన చేసి తరువాత కాలంలో నిర్మాణం కూడా పూర్తి చేయడం జరిగింది. మొదటి అంతస్థును గతంలోని వైసిపి సచివాలయాలు కేటాయించి అందుబాటులోకి తీస్కొని వచ్చినప్పటికీ, రైతు బజార్ కి ఉద్దేశించిన గ్రౌడ్ ఫ్లోర్లో మాత్రం రైతు బజారు షాపులకు లబ్దిదారులను ఎంపిక చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నేటికీ రైతు బజారులో షాపులు కేటాయింపులు జరుగక రైతుబజారు ప్రారంభం కాకపోవడం వల్ల ఈ ప్రాంగణం నిరుపయోగంగా మారి సాయంత్రం వేళా సాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిన పరిస్థితి నెలకొనడం అధికారుల అలసత్వానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మున్సిపల్ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ స్పందించి రైతు బజారు షాపులకు లబ్దిదారులను గుర్తించి వారికీ తక్షణమే షాపులను కేటాయించి రైతు బజారు ప్రారంభానికి అధికారులను చర్యలు చేపట్టాలని లేని పక్షంలో వివిధ స్థాయిలలో అధికారుపై ఒత్తిడి చేసేందుకు కావాల్సిన ఉద్యమానికి స్థానిక నాయకత్వానికి సిపిఐ విజయవాడ నగర సమితి తరపున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ నాయకులు బోర రామకృష్ణ, మోకా దుర్గారావు (చిన్న), మురుగేషన్ రాము, పగిడికత్తుల రాము, నగర యువజన సమాఖ్య నాయకులు కంచర్ల భార్గవ్, లంకె సాయి, స్థానిక డివిజన్ పార్టీ నాయకులు పిట్టా అప్పారావు, తుపాకుల ప్రతాప్, ఎస్.కె. సిద్ధిక్, బల్ల నరసింహరాజు, తిప్పాబాతుల వెంకటేశ్వరరావు, కాగితాల కనకారావు, టంగుటూరు ధనుంజయ్ కుమార్, బోర రాము, సయ్యద్ హాకిమ్, పీత శేఖర్, పెద్దాడ బాబ్జి, పోరంకి చిన్నారావు, తుపాకుల నాగేశ్వరరావు, చెక్క తిలక్ వర్మ, వడుగు శ్రీనివాసరావు, మితింటి గోపికృష్ణ, కర్రీ రాజేష్, బాబురావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదు

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం నిర్వహించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 13 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 5, ఇంజనీరింగ్ 7, హార్టికల్చర్ 1 మొత్తం కలిపి 13 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానెర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఇంచార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత యోగా పోటీలకు కేబీఎన్ విద్యార్థులు



విజయవాడ పశ్చిమ, అక్టోబరు 13: (వార్తా ప్రభ ప్రతినిధి) కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల యోగ పోటీలలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, అఖిల భారత పోటీలకు ఎంపికైనట్లు కె.బి.ఎన్. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. సోమవారం కాలేజీలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ అక్టోబరు 10వ తేదీన విజయవాడ పి.బి. సిద్ధార్థ కాలేజీలో యూనివర్శిటీ స్థాయి పోటీలు జరిగాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎండి. జీబా తహరీమ్ (ఫైనల్ బి ఎస్ సి బయో టెక్నాలజీ), ఎస్.కె. సమీరా (ఫైనల్ బి ఎస్ సి బయోటెక్నాలజీ), ఎం రాకేష్ (సెకండ్ బీఎస్సి ఎలక్ట్రానిక్స్), ఇ. నాని కృష్ణ చైతన్య (సెకండ్ బీఎస్సి డేటా సైన్స్), పి సత్యప్రసాద్ రాజు (డిప్లమా ఇన్ యోగ), వి. కుమార్ రాజు (సెకండ్ బీకాం కంప్యూటర్స్) అఖిల భారత పోటీలకు ఎంపికయ్యారన్నారు. నవంబరులో ఎస్వీ వ్యాస యూనివర్శిటీ (బెంగళూరు)లో జరిగే పోటీల్లో మహిళల జట్టు, వేల్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (చెన్నై) లో జరిగే పోటీల్లో పురుషుల జట్టు పాల్గొంటున్నట్లు చెప్పారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావు, యోగా ట్రైనర్ వై.కె.ఎస్.డి. గౌరీనాథ్ లను అభినందించారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన బైరెడ్డి



కనిగిరి అక్టోబర్ 13 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో సోమవారం పామూరు మండల మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను విఆర్ఓ కుమార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రేషన్ కార్డుదారుని కి స్మార్ట్ రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర చరిత్రలోనే ఇది ప్రప్రథమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వగ్గంపల్లి సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, పంచాయతీ సెక్రటరీ హరి నారాయణ, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మండల మాజీ తెలుగు రైతు అధ్యక్షులు రెక్కల రమణారెడ్డి, ముక్కు తిరుపతయ్య, పాలేటి దానం గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాలకులు.... ప్రజా ప్రతినిధులు ఎవ్వరూ ఈ సమస్యలు పట్టించుకోరు

**● ఆదమరిచారో ...ఇక అంతే......**

**● ప్రయాణికులూ జర భద్రం**



విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)రోడ్డు ప్రమాదం జరిగి ఏదైనా ప్రాణ నష్టమో... ఎవరికైనా కాలో చేయ్యో విరిగితేగాని స్పందించని అధికారులు... ప్రజా ప్రతినిధులు సకాలంలో నిద్రలేవని సంఘటనలు ఎన్నో చోటుచేసుకున్న మన బెజవాడ నగరంలో ప్రయాణీకులూ జర భద్రం ఏమాత్రం ఆదమరిచారో ఇక ఇంతే.....అందుకే మనల్ని మనమే కాపాడుకోవాలి. నిత్యం వేలాది వాహనాలు రకపోకలతో ఎంతో రద్దీ గా వుండే ఎర్రకట్ట రోడ్డు పరిస్థితి మరీ అధ్వాన్న స్థితిలో గోతులు పడ్డాయి. తృటిలో తప్పించుకున్న ప్రమాదాల నుండి బయట పడిన వారు హమ్మయ్య అంటూ వూపిరి పీల్చుకొన్న సంఘటనలు నిత్యకృత్యమైయ్యాయి.ఆలాగే చ్చిట్టినగర్ రేణుకా టీ స్టాల్ మలుపులో పడిన పెద్ద గొయ్యి మృత్యుకుహరంలా భయ పెడుతున్న తీరుపై స్థానికులు, భయాందోళనకు గురవుతున్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఈ గోతులు అధికారులు ఇప్పటికైనా శాస్వితంగా పూడ్చి ప్రమాదాలు నివారించాలని ద్విచక్ర వాహనాల చోదకులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కృష్ణవేణి తరంగాల సవ్వడి,నురగల ఒడ్డున శ్రీ ప్రత్యేక శనైశ్చర స్వామి దేవస్థానం నూతన కమిటీకి అభినందన సభ





విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 13: (వార్తా ప్రభ ప్రతినిధి) కృష్ణవేణి తరంగాల నురగల సవ్వడి ఒడ్డున......కృష్ణా నది తీరాన ఉన్న శ్రీ ప్రత్యేక శనైశ్చర స్వామి దేవస్థానం కమిటీకి ఎంపికైన సభ్యుల అభినందన కార్యక్రమం సోమవారం దేవస్థానం ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కే. నాగుల్ మీరా, టి ఎన్ టి యు సి పశ్చిమ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల రవీంద్ర తదితరులు పాల్గొని కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని చెప్పారు. శ్రీ ప్రత్యేక శనైశ్చర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ గణపా రామారావు (రాము), కమిటీ సభ్యులు నవిరి మహేష్, తాజ్ నోత్ శ్రీనివాస నాయక్, యర్రంశెట్టి పద్మ కుమారి, నందిపాటి నరసింహారావు, కాంద్రకోట కనకవల్లి నాయుడు, చెవుల శ్రీనివాస్ బాబు, చిన్న ముత్తేవి వెంకట సత్య అరుణ, గుండు గాయత్రి, భోగవల్లి నాగబాబు, కొమ్మోజు కామాక్షి, ప్రధానార్చకులు తూటుపల్లి శ్రీమన్నారాయణ తదితరులను కూటమి నాయకులు అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో కూటమి నాయకులు సాదర బోయిన ఏడుకొండలు, రాజు సోలంకి, పేరాబత్తుల రమణ, సగురుపిళ్ళ రమేష్, ఖాజా, ముదిగొండ శివ, పిళ్ళా సుదర్శన్, ఉప్పాడి రాము, అమరా గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో విస్తృతంగా డీసిల్టింగ్ పనులను చేపట్టాలి

***విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర***





విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ నగరంలో వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన ఉండకుండా విస్తృతంగా డీసిల్టింగ్ పనులను చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్. నైజాం గేట్ పాత రాజరాజేశ్వరి పేట ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో విస్తృతంగా డీసిల్టింగ్ పనులను చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, పాత రాజరాజేశ్వరి పేట రైల్వే గేట్ వద్దన్న డ్రైన్ ను డ్రోన్ ద్వారా పరిశీలించి త్వరగా నిర్మాణ పనులను మొదలు పెట్టాలని అన్నారు, తీసిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని రోడ్డుపైన వ్యర్థాలను వంచకూడదని, వర్షం పడితే ఆ వ్యర్థాలే మళ్ళీ కాలువలోకి వెళ్లి మళ్లీ డీసిల్టింగ్ పనులు చేయవలసి వస్తుందని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ జాస్మిన్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్

**మచిలీపట్నం అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళలకు ఉచితంగా ఏర్పాటుచేసిన రొమ్ము క్యాన్సర్ పరీక్షల సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. శ్రీ పింగళి వెంకయ్య వైద్య కళాశాల, ప్రభుత్వ బోధన సర్వజన ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ అవగాహన నెలు పింక్ అక్టోబర్ సందర్భంగా సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్ లో ఏర్పాటుచేసిన ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షల శిబిరాన్ని, అడ్వాన్సుడ్ మొబైల్ డయాగ్నస్టిక్ యూనిట్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని అంటూ కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబమంతా ఆరోగ్యంగా ఎలా ఉండేలా చూసుకుంటారన్నారు. మహిళల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కలిగిస్తూ అక్టోబర్ నెలను పింక్ అక్టోబర్ నెలగా పాటించడం జరుగుతుందన్నారు. మహిళలు అల్ట్రాసౌండ్, మామోగ్రామ్ వంటి



పరీక్షల కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఈ పరీక్షలను కలెక్టరేట్లో ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ వైద్య పరీక్షలు ప్రతి సోమవారం, గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మహిళలకు ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం క్షేత్రస్థాయిలో సంచార వాహనం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పరీక్షలు చేయించుకున్న వారికి సంబంధించిన వివరాలను ఎవరికి తెలియకుండా రహస్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, కలెక్టరేట్ డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో రాధిక, డాక్టర్ బి పద్మావతి, డాక్టర్ ఇంద్రజ, రేడియోలజిస్ట్ అంజన్ కుమార్ పలువురు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు వితరణ





**గుంటూరు: అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ మరియు శ్రీకృష్ణ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక కాకుమాను వారి తోట 5వ లైన్ నందు గల యానాది కాలనీ లో నివసిస్తున్న నిరుపేదలకు బియ్యం, దుస్తులు తోపాటు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగినది. నిరుపేదలు నివసించే కాలనీలో వారి అవసరాలకు సంబంధించినవి ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అని ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ అన్నారు. మన పరిసర ప్రాంతాలలో నివసించే నిరుపేదలకు వారి అవసరార్థం మనకు తోచినంత సహాయం చేయడం కోసం మనమందరం కూడా నెలలో కొంత డబ్బులు కేటాయించుకుని వాటితో మనకి వీలైనంతవరకే నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేయవచ్చు అని ట్రస్ట్ సభ్యులు కోనంకి మురళికృష్ణ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఇంచార్జ్ భగత్ సింగ్, ట్రస్టు సభ్యులు రామకృష్ణ, చంద్ర కిరణ్ మరియు గురు సాయి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎంపీ తెన్నేటి



**చీరాల, అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిన్నటి రోజున చీరాల వాడరేవు బీచ్ లో ప్రమాదవశాత్తు ఐదుగురు యువకులు మృత్యువాత పడడంపై బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సమాచారం అందిన వెంటనే ఎంపీ , జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,ఎస్పీ ఉమామహేశ్వర్ మరియు అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. మృతుల కుటుంబీకులకు తగిన సహాయ సహకారాలు అందించాలని వారికి సూచించారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## వైభవోపేతంగా శ్రీ వెంకటేశ్వరుని కల్యాణం...



**గుడ్లవల్లేరు:అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డోకి వ ర్రం భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో వైభవోపేతంగా వేద పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ కనులపండువగా నిర్వహించారు. ఈ కల్యాణంలో అధికసంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలు బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ఉన్నారు.



## గద్వాల సోమన్న "మిఠాయి పొట్లం" పుస్తకావిష్కరణ





**హైదరాబాద్, అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న విరచిత 80వ పుస్తకం"మిఠాయి పొట్లం" పుస్తకావిష్కరణ శారదా కల్చరల్ లైవ్ స్టూడియో హాల్, హిమాయత్ నగర్,హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. సంగీత, సాహిత్య, సాంస్కృతిక సమన్వయ సంస్థ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి, గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి, గుర్రం జాషువా మరియు సాలూరి రాజేశ్వరరావు సంస్మరణ సభలో, జాతీయ కవి సమ్మేళనం పురస్కరించుకొని ప్రముఖ తెలుగు సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు కుమారుడు సాలూరి వాసురావు, కళాపోషకులు ఏ. ఎల్. కృష్ణారెడ్డి మరియు డా. వి. డి. రాజగోపాల్ ల చేతుల మీద ఆవిష్కరించడం విశేషం. అనంతరం ఈ పుస్తకాన్ని పులిగడ్డ మల్లికార్జున రావు కి అంకితమిచ్చారు. అత్యల్ప కాల వ్యవధిలో 80 పుస్తకాలు ముద్రించి,పలు చోట్ల ఆవిష్కరించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న కవి గద్వాల సోమన్న విశేష కృషికిగాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, సాహిత్యప్రముఖు గాయకులు డా. శరత్ చంద్ర,,అరవా రవీంద్ర బాబు,శివ రమ్య, మరియు హరిచందన మొదలగు వారు పాలొగొన్నారు.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "72" ఫిర్యాదులు.

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపధ్యంలో ఈ సోమవారం కూడా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 72 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 41, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, కొట్లాటకు సంబంధించినవి 1, వివిధ మోసాలకు సంబంధించినవి 3, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి 6,



దొంగతనాలకు సంబంధించి 2, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 15, మొత్తం 72 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తాం...

- ఇంటర్మీడియట్ ఉద్యోగుల సేవా సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం...
- ఎఫ్.ఆర్.ఎస్. నిబంధనలు భోధనేతర సిబ్బందికి ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వర్తింపజేయాలి





**విజయవాడ, అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంటర్మీడియట్ విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యవర్గం అంకితభావం, బాధ్యతాయుతంగా పనిచేస్తుందని ఇంటర్మీడియట్ ఉద్యోగుల సేవా సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎ. శ్రీనివాసులు అన్నారు. గాంధీనగర్లోని ఎన్జీజీవో హెూం లో సోమవారం రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షునితో సహారాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖలో బోధనేతర సిబ్బందికి అధికారుల నుంచి ఎదుర్కొన్నటువంటి ప్రధాన సమస్య ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా జిల్లా కార్యాలయ నియమావళి నిబంధనలకు అనుగుణంగా రాష్ట్రంలో జూనియర్ కళాశాలు, జిల్లా వృత్తివిద్య కార్యాలయాలు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే బోధనేతర సిబ్బంది విధులకు హాజరయ్యేలా రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ ఉద్యోగుల సేవా సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షులు ఏ. శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా ఏ. శ్రీనివాసులు (తిరుపతి),సహాధ్యక్షుడు ఐ. రాంబాబు ( మొవ్వ), ఉపాధ్యక్షులుగా ఎస్.డి. అబ్దుల్ సమద్ (నెల్లూరు), యోసేపు (జీలుగుమల్లి),ఈ.వి. రాఘవేంద్ర గౌడ్ (ఆత్మకూరు), (నెల్లిమర్ల),టీ. మధుస్వామి (కర్నూలు),ప్రధాన కార్యదర్శి బి.వి. సుధాకర్ (పెందుర్తి),కార్య నిర్వాహక కార్యదర్శి పి. సురేష్ బాబు (పిఠాపురం)10 కార్యదర్శి ఎన్. మురళీ మోహన్ పా ం శా ల సహాయకుడు (సబ్బవరం), కార్యదర్శులుగా ఎస్. మల్లికార్జున రాజు (కడప), ఎం. క్రాంతి కుమార్ పాఠశాల సహాయకుడు (పెడన), పి. సాయి శివకుమార్ (చేబ్రోలు),14 మహిళా విభాగం కార్యదర్శులుగా వి.ఎం. ప్రియదర్శిని (నెల్లూరు), ఎం. వెంకటేశ్వరి (చింతలపూడి), ఎం. మనోజ్ఞ (వేలంగి), ప్రచార కార్యదర్శిగా ఎల్. శ్రీహరి బాబు (మైలవరం), కోశాధికారిగాచి. శ్యామ్ బాబు పాఠశాల సహాయకుడు, జి.జె.సి., (పిట్టలవానిపాలెం) ఎన్నికయ్యారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ద్వారా నిర్వహించబడుతున్నటువంటి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధనేతర సిబ్బందికి కూడా పరీక్షల నిర్వహణ విధులలో గతంలో మాదిరిగానే బాధ్యతలను అప్పగించాలన్నారు. ఆఫీస్ సబార్డినేట్ నుంచి జిల్లా కార్యాలయంలో సూపరిండెంట్ పోస్టులు వాటిని పదోన్నతుల ద్వారా సత్వరమే భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కార్యాలయాలు ప్రాంతీయ సమీక్ష సంచాలకుల కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న బోధ నేతర సిబ్బంది యొక్క అన్ని క్యాడర్లకు చెందినటువంటి సీనియారిటీ లిస్టులను అత్యవసర ప్రాతిపదికన క్యాడర్ వైజ్ గా తయారుచేసి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 84 ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ అదే విధంగా నూతనంగా ఏర్పడినటువంటి 13 జిల్లాల్లోని జిల్లా కార్యాలయాల్లో బోధ నేతర సిబ్బంది నియామకాలను చేపట్టి అత్యవసర ప్రాతిపదికన ఆయా క్యాడర్లలో ఉన్నటువంటి పోస్టులను నింపవలసినదిగా ఇంటర్మీడియట్ ఉద్యోగుల సేవా సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఏ. శ్రీనివాసులు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బి.సి.హెచ్. సుధాకర్ తదితరులతో సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముగిసిన జీఎస్టీ బైక్ ర్యాలీ



**విస్సన్నపేట అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు,ఎంఈఓ శంకరరావు ఆధ్వర్యంలో హీరో హెూండా (ఐశ్వర్య హెూండా) సంయుక్త సహకారంతో జీఎస్టీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ ప్రాంగణంలో జీఎస్టీ జీవోకు ముందు మామూలు ధరలతో నరేగా ఏపీవో కొనుగోలు చేసిన వాహనానికి జీఎస్టీ విడుదలైన తర్వాత అదే మోడల్ వాహనం మండల విద్యాశాఖ అధికారి శంకరరావు కొనుగోలు చేయటంతో 16000 తగ్గిందని తెలియజేయడం జరిగింది. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమములో భాగంగా ఎలక్ట్రానిక్,వస్త్ర దుకాణాలు, వాహనాలు తదితరాల అమ్మకాల షాపులలో ప్రత్యక్షంగా ఎంపీడీవో సేల్స్ ప్రమోటర్ గా పరకాయ ప్రవేశం చేసి కొనుగోలుదారులకు అవగాహన కల్పించడంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వస్త్రదానం!

**వెయ్యి మందికి పైగా దుస్తులు పంపిణీ.**




**మచిలీపట్నం అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా "స్వచ్ఛతాహి సేవ" కార్యక్రమం భాగంగా, "మీ పాత బట్టలు %-% మరికొందరికి కొత్త బట్టలు" అనే నినాదంతో మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజల సహకారంతో మంచి స్థితిలో ఉన్న పాత దుస్తులను సేకరించారు. సేకరించిన ఆ దుస్తులను ఇటీవల నారాయణపురం యానాదుల కాలనీ, ఉల్లింగిపాలెం పేదల కాలనీ, రైలుపేట వైఎస్ఆర్ కాలనీ ప్రాంతాలలో నివసించే సుమారు 400 మంది పిల్లలు మరియు 600 మంది మహిళలు, పురుషులుకు అవసరానికి అనుగుణంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైత్రి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ం "మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటుంది. వసతిగృహాల్లో ఉన్న బాలబాలికలకు అన్నదాన కార్యక్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు రక్తదానం, పర్యావరణహితం కోసం మొక్కల నాటడం వంటి అనేక కార్యక్రమాలతో ఫౌండేషన్ విశేష ఆదరణను పొందింది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్ , గౌరవాధ్యక్షులు వరప్రసాద్, ఉపాధ్యక్షులురిలాక్స్ టి. ప్రసాద్, ఫుడ్ కమిటీ చైర్మన్ అనిల్ , సభ్యులు సుధీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంతో తల్లి బిడ్డకు పూర్తి ఆరోగ్యం




**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** గర్భిణులు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో పుష్పలత అన్నారు. ఇబ్రహీంపట్నం సెక్టార్ పరిధిలోని స్థానిక భీమరాజు గుట్ట సామాజిక భవనంలో సోమవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ అసోసియేట్ సిహెచ్.దివ్యశ్రీ పోషకాహార ప్రాముఖ్యత, 1000 రోజుల సంరక్షణ గురించి గర్భిణులు, బాలింతలకు వివరించారు. సెక్టార్ సూపర్ వైజర్ మాధవి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. సెక్టార్ సూపర్ వైజర్ శివకుమారి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను వివరించారు. 22వ వార్డు కౌన్సిలర్ దేవ కుమారి మాట్లాడుతూ ఆహార నియమాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం వంటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## డ్రెయిన్లలో పూడికతీత

**వార్తా ప్రభ ఎఫెక్ట్**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొటికలపూడిలో డ్రెయినేజీలను పూడిక తీశారు. కొటికలపూడి గ్రామంలో డ్రైనేజీ అస్తవ్యస్తం పేరుతో ఈ నెల 12న వార్తా ప్రభ దినపత్రికలో వార్తా ప్రచురితమైంది. స్పందించిన అధికారులు డ్రెయిన్లలో సిల్ట్ తొలగించి మురుగు నీటి పారుదలకు చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం.

**బెల్లంపల్లి సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** హైదరాబాద్ కోఠీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాలు లో ఆదివారం టి. సి. ఏ. రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ నేతృత్వంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మంచిర్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్ తెలిపారు. నూతన టిసిఏ రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు బి.బి. పాటిల్, ప్రధాన కార్యదర్శిగా ధరం గురువారెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ప్రేమ్ చందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అయన తెలిపారు.

# ఆరోగ్యవంతమైన మహిళ, శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పి.ఆర్. ప్రదీప





**చంద్రగిరి :అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆరోగ్యవంతమైన మహిళ, శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అన్న సందేశంతో, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసోత్సవ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఇందులో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చంద్రగిరి సీడీపీఓ పి.ఆర్. ప్రదీప ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయిలో పోషణ మాసోత్సవ%శీ% చంద్రగిరి లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీడీపీఓ పి.ఆర్. ప్రదీప మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యం, పోషణ మరియు అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా స్థూలకాయం నివారణ, బాల్యదశ సంరక్షణ మరియు విద్య,శిశు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు,పిల్లల సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించడం జరిగింది.తల్లిదండ్రులు తమ పిల్లల ఆహారపు అలవాట్లు, రోజువారీ దినచర్య, శారీరక శ్రమ, నిద్ర వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మరియు పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లు అలవర్చాలి, జంక్ ఫుడ్‌కి దూరంగా ఉంచాలి, ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకునే అలవాటు చేయాలి, అతిగా తిననివ్వకూడదు. తినేటప్పుడు మొబైల్ ఫోన్లు, టీవీ వంటి దృష్టి మరల్చే అంశాల నుండి దూరంగా ఉంచి, శారీరక శ్రమను ప్రోత్సహించాలని చెప్పడం జరిగింది.తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, గర్భవతి మరియు బాలింతలు అందరూ చాలా ఉత్సహంగా పాల్గొన్నడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లలిత కుమారి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ లేఅవుట్ లో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

జి.కొండూరు హౌసింగ్ లేఅవుట్ ను సందర్శించిన కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ





**జి.కొండూరు:అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హౌసింగ్ లేఅవుట్ లో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు.కీస్(తాళాలు) హ్యాండవర్ కార్యక్రమంలో భాగంగా జి.కొండూరు గ్రామ శివారు 30వ జాతీయ రహదారి బైపాస్ పక్కన ఉన్న హౌసింగ్ లేఅవుట్ ను కలెక్టర్ జి.లక్ష్మీశ సోమవారం సాయంత్రం సందర్శించా రు.ఈ సందర్భంగా హౌసింగ్ కాలనీ వాసుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో కొద్దిపాటి వర్షానికే రోడ్లన్ని బురదగా మారడంతో నడిచేందుకు ఇబ్బందిగా ఉందని, డ్రైనేజీ వ్యవస్థ లేదని, పక్కనున్న పొలాల్లో నీళ్ళు కాలనీలోకి వస్తున్నాయని దీంతో పారిశుధ్య సమస్య తలెత్తుతుందని మహిళలు కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లకు రెండు వైపులా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు.దీంతో కలెక్టర్ లక్ష్మీశ స్పందించి రోడ్లు డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కాలనీలో నిర్మాణ దశలో ఇల్లు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కాలనీలో 242 మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించగా, వీటిలో 86 ఇల్లు కంప్లీట్ అయ్యాయని, మిగిలిన వారు కూడా నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రజని, హౌసింగ్ డిఇ పిచ్చయ్య, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మణిందర్ సింగ్, మండల ఇంచార్జ్ సర్వేయర్ జనార్ధన్ రావు, ఇబ్రహీంపట్నం మండలం హౌసింగ్ ఏఈ నాగరాజు,వీఆర్వో అనూష, విలేజ్ సర్వేయర్ వెంకటేశ్వరరావు ఉన్నారు.

# జయలక్ష్మి పాలకవర్గం అవినీతిపై జిల్లా కలెక్టర్ కి వినతి




**కాకినాడ, అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జయలక్ష్మి బ్యాంక్ ప్రస్తుత పాలక వర్గంలో బోర్డు సభ్యుడు, అధ్యక్షుడైన గంగిరెడ్డి త్రినాథరావు నేత్రుత్వంలోని రు 3.77 కోట్లు బాధితుల సొమ్ము దుర్వినియోగం చేశారనీ, సహకార శాఖ ఆధ్వర్యంలో విచారణ జరిపి నివేదిక అందచేసినట్టు స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఈరంకి రఘుభూషణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ బోర్డు రద్దు చేసి, బాధితుల ఇబ్బందుల దృష్ట్యా కొత్త బోర్డు ఏర్పాటు చేసుకోవడానికి మార్గం సుగమం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి సోమవారం ప్రజా ఫిర్యాదులో వినతిపత్రం అందచేశారు. ఈరంకి రఘు భూషణ్ ఆధ్వర్యంలో బాదితులు ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, బదరి నారాయణ, కస్తూరి రవికుమార్, వీఎస్వీ సుబ్బారావు , ప్రభాకర్, బేగం, రాజేశ్వరి పాల్గొన్నారు.

# రూ 58,500/- విలువగల టపాసులు సీజ్



**కోడూరు, అక్టోబర్13 (వార్తా ప్రభ) :**కోడూరు లైసెన్స్ లేకుండా విక్రయిస్తున్న టపాసులు సీజ్ చేసినట్లు కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు. సోమవారం కోడూరులో 3వవార్డు నందు టపాసులు విక్రయిస్తున్నారన్న సమాచారంతో,రెవిన్యూ అధికారులు,పోలీస్ సిబ్బంది సోదాలు నిర్వహించి రూ 58,500/- విలువగల టపాసులు సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.బాణ సంచా విక్రయాల లైసెన్సు పొందిన దుకాణాల్లోనే ప్రభుత్వ నిబంధలనకు అనుగుణంగా బాణసంచా విక్రయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి,ఆర్ ఐ సుభాషిణి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యే నవీన్ యాదవ్ కే తమ మద్దతు

## అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్







**హైదరాబాద్ , అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ నాయకత్వంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ మరియు గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఎం. విజయ్ కుమార్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ, అఖిల భారత యాదవ మహాసభ తరఫున నవీన్ యాదవ్ కి పూర్తి మద్దతు ప్రకటించారు. యాదవ సమాజం యొక్క ఐక్యత, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం బలపడే దిశగా ఈ మద్దతు ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, గ్రేటర్ఈ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఎం. విజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గజ్జి శుభాకర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు శశి యాదవ్, నుచ్చు శివ యాదవ్, గైరబోయిన నితిన్ యాదవ్, గోపనబోయిన కశ్యప్ యాదవ్, సంయుక్త కార్యదర్శి మహేష్ యాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాయనోళ్ళ రవీందర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు పి. లక్ష్మీపతి యాదవ్, లీగల్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బావని మురళీధర్ యాదవ్, రాజశేఖర్ యాదవ్, నక్క మహేశ్ యాదవ్, రాజు యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.దాదాపు యాభైమంది యాదవ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నవీన్ యాదవ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీసిటీలో శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ





**తిరుపతి అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి):**శ్రీసిటీలో నూతన ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి సోమవారం ఉదయం భూమి పూజ జరిగింది. శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎన్.శివ ప్రసాద్ ఆధ్వర్యంలో లాంఛనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ హాజరయ్యారు.మొదటి దశలో రూ.75 లక్షల పెట్టుబడితో 10 పడకలు, ప్రత్యేక అవుట్‌పేషెంట్ సేవలతో వచ్చే ఉగాది నాటికి ఈ ఆసుపత్రి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని డా. శివ ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడమే కాకుండా, జాతీయ లక్ష్యమైన 'స్వస్థ భారత్' చొరవను ఇది ముందుకు తీసుకువెళ్తుందని పేర్కొన్నారు.ఈ ఆసుపత్రిలో పంచకర్మ, ప్రసూతి తంత్ర (ప్రసూతి %ం% స్త్రీసంబంధిత వ్యాధులు), కాయచికిత్స (సాధారణ వైద్యం) వంటి ప్రత్యేక విభాగాలు ఉంటాయన్నారు. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి డయగ్నస్టిక్ ల్యాబ్, పంచకర్మ %ం% క్షారసూత్ర చికిత్స, యోగా మరియు వెల్‌నెస్ సౌకర్యాలు, సంతానోత్పత్తి, రుమటాలజీ, లైఫ్‌స్టైల్ సంబంధిత వ్యాధులు, చర్మ %ం% సౌందర్య చికిత్సల విభాగాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా నిరీషా మాట్లాడుతూ, సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని ఆధునిక వైద్య విధానాలతో సమన్వయం చేస్తూ శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి శ్రీసిటీలో సమగ్ర ఆరోగ్య కేంద్రంగా ఎదుగుతుందని వ్యాఖ్యానించారు. శ్రీసిటీ సహజ సిద్ధ అనువైన వాతావరణం దీనికి అత్యంత అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

# నారా భువనేశ్వరికి ప్రతిష్టాత్మక అవార్డు....






**అమరావతి అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి, నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్ ) కుమార్తె నారా భువనేశ్వరి కి ప్రతిష్టాత్మక డిస్టింగ్విష్డ్ అవార్డు లభించడం పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ హర్షం వ్యక్తం చేశారు ప్రజాసేవ, సామాజిక రంగాల్లో భువనేశ్వరి చేసిన సేవలకు గుర్తింపుగా.. ఈ అవార్డు వచ్చిందని ఆయన అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్, బ్లడ్ బ్యాంకులను భువనేశ్వరి సక్సెస్ ఫుల్ గా నడుపుతున్నారని ఎన్నో సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అత్యున్నత అవార్డు భువనేశ్వరి కి వరించడం గర్వంగా ఉందన్నారు. భువనేశ్వరి గారు మరిన్ని అవార్డులు అందుకోవాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాతర్ల రమేష్ ఆకాంక్షించారు.

# బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్త తీసుకోండి

## జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించిన సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న

**నూజివీడు:అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజారాణి, అగ్నిమాపక సిబ్బంది, మున్సిపల్, పోలీసు అధికారులు, సిబ్బంది జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొనగా, బాణాసంచా కాల్చే సమయంలో పర్యావరణ పరిరక్షణ కోసం, వ్యక్తిగత భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న వివరించారు. బాణసంచా కాల్చే సమయాల్లో పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత భద్రత కోసం కొన్ని ముఖ్యమైన సూచనలు, చేయకూడని విషయాలు ప్రజలకు తెలియజేయాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. క్రాకర్స్ వెలిగించడానికి పొడవైన కొవ్వొత్తి, ధూపకర్రము వాడాలని, ముఖ్యంగా పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దవారి పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా టపాకాయలకు ఆరుబయట, ఖాళీ ప్రదేశాన్ని ఎంచుకోవాలని, కంటి రక్షణ కోసం గాగుల్స్ ధరించాలని సూచించారు. కాలినచోట వెంటనే తడి నీళ్లు పోయండి, అవసరమైతే ఆసుపత్రికి వెళ్లాలన్నారు. పేలని టపాకాయలను తక్షణమే తిరిగి కాల్చడానికి ప్రయత్నించకండి, పక్కకు వెళ్లి కొంతసేపు వేచి చూడాలని, తప్పనిసరిగా రెండు బకెట్లు నీళ్లు, ఇసుక దగ్గర పెట్టుకోవడం మంచిదన్నారు. సురక్షితంగా ఉండేందుకు కాటన్ దుస్తులు ధరించాలని, కంటికి బాణసంచా కాల్చేటప్పుడు గాయం జరిగినచో కళ్ళను నలపవద్దని సూచించారు. చల్లని నీటితో కడిగి వెంటనే వైద్య సహాయం కొరకు హాస్పిటల్ కి వెళ్లాలన్నారు. పెద్ద శబ్దం వచ్చే బాణ సంచి నుండి చెవులకు హాని కలగకుండా చెవిలో కాటన్ ప్లగ్ పెట్టుకోవాలన్నారు. అదేవిధంగా చేయకూడనివి కొన్ని ముఖ్యమైన సూచనలు చెప్పారు. టపాకాయలను చేతిలో పట్టుకుని వెలిగించకూడదని, వాటిపై వంగి వెలిగించవద్దని తెలిపారు. టపాకాయలను జేబులో పెట్టుకోవద్దని, వదులుగా ఉన్న సింథటిక్ దుస్తుల్లో అస్సలు టపాసులు కాల్చవద్దన్నారు. ముఖ్యంగా పెద్దల సాయంలేకుండా, పిల్లలు కాల్చకూడదని, పేలని టపాసును మళ్లీ కాల్చడం ప్రమాదకరం అన్నారు. కాలినచోట నూనె, ఆయింట్మెంట్, క్రీమ్ వాడవద్దని, మొదట నీళ్లు పోసి ఆ తర్వాత వైద్య సహాయం పొందాలని సూచించారు. ముఖ్యంగా ఇళ్ళలో, గ్యాస్ సిలిండర్, ఎలక్ట్రిక్ స్విచ్ దగ్గర, ఇరుకైన ప్రదేశాల్లో టపాకాయలు కాల్చవద్దని సూచించారు. ఇతరులపై, పశువులపై టపాసులు విసరడం చాలా ప్రమాదకరమని, పెద్ద శబ్దం వచ్చే బాణ సంచ వలన చెవికి హాని కలిగే విదంగా దగ్గరగా ఉండకూడదని తెలిపారు. ఈ సూచనలు గమనిస్తే బాణసంచా కాల్చే సమయంలో ప్రమాదాలు తగ్గి, సురక్షితం, ఆనందంగా సంబరాలు జరుపుకోవచ్చు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న జూమ్ కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి తెలియజేశారు.

# భారీ వర్షాల వల్ల పశువులకు అంటు రోగాలు సోకి ఇబ్బంది పడుతున్నాయి.

- **తక్షణమే మందులు కొనుగోలు చేసి పశు ఆసుపత్రిలో అందుబాటులో ఉంచండి**
- **రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి కి పాడి రైతులు మరియు గొర్రెల,మేకలు పెంపకం దారుల సంఘ అధ్యక్షులు ఏం.రామ కృష్ణ వినతి.**

**విజయవాడ, అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో గత 20 రోజుల నుండి భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తూ ఉన్నాయనీ, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న పశువులకి ఆవులకి, గొర్రెలకు, మేకలకు అంటువ్యాధులు సోకి విపరీతంగా అల్లాడుతున్నాయని పాడి రైతులు మరియు మేకలు గొర్రెలు పెంపకం దారుల అధ్యక్షులు ఏం. రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. . తక్షణమే అంటువ్యాధుల నివారణకు మందులు కొనుగోలు చేసి అన్ని పశువైద్యశాల అందుబాటులో ఉంచాలని యూనియన్ తరుపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో గత 20 రోజుల నుండి అన్ని ప్రాంతాల్లో ఉత్తరాంధ్ర రాయలసీమ దక్షిణ కోస్తా అన్ని జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసినవి ఈ వర్షాల వలన పశువులకు ఆవులకు గొర్రెలకు మేకలకు గిట్టల మధ్య పుండులు మూతి పండులు అనేక రకాల అంటువ్యాధులు విపరీతమైనటువంటి జ్వరాలు సోకి అల్లాడిపోతున్నాయన్నారు. వాటి నివారణకి రైతులు స్థానిక పశు వైద్యశాలకు వెళ్తే కొన్నిచోట్ల డాక్టర్లు ఉండరు డాక్టర్లుంటే మందులు ఉండటం లేదు ఇది నేడు మన ఆంధ్రప్రదేశ్లో నెలకొన్నటువంటి పరిస్థితి గా రామక్రిష్ణ పేర్కొన్నారు.ఈ విషయం మీద తను అనేక హాస్పిటల్స్ కి వెళ్లడం జరిగిందనీ, అనేకమంది డాక్టర్లను కూడా త కలవడం జరిగింది. ఇప్పటివరకు కూడా ఈ అంటూ వ్యాధుల నివారణకు మందులు లేవు అని కనీసము టెరామైసిన్ గాని కాప్ కు సంబందించిన మందులు గాని, ఐ ఫీవర్ ను కంట్రోల్ చేయడానికి మందులు గాని మా ఆస్పత్రికి రాలేదు. హాస్పటల్ మందులు లేవు అని చెప్పి మా దృష్టికి తీసుకురావడం జరిగింది ఏమిటి అని విచారించగా మందులు కంపెనీలకు వేల కోట్ల రూపాయలు బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం రావాల్సి ఉందని అందుకని నూతనముగా మందులు కొనుగోలకు ఇబ్బంది పడుతున్నారని మరియు నూతన టెండర్ కూడా ఫైనల్ కాలేదని రామక్రిష్ణ పేర్కొన్నారు.కంపెనీల వారిని కూడా మేము సంప్రదిస్తే అదే చెబుతున్నారనీ,రాష్ట్ర ప్రభుత్వము బకాయిలు చెల్లించలేని పరిస్థితి మూలంగా కొత్తగా మందులు కొనుగోలు కోసం పశు సంవర్ధక శాఖ రాష్ట్ర కేంద్రం వెనకడుగు వేస్తుందేమో అని మాకు అనుమాన మన్నారు. తమరు జోక్యము చేసుకొని తక్షణమే అన్ని కంపెనీల నుండి మనకి అవసరమైనటువంటి మందులు అన్నిటిని కూడా కొనుగోలు చేసే విధంగా తమరు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మందులు కంపెనీలకు కోట్ల రూపాయలు బకాయిలును కూడా తక్షణమే చెల్లించి వారిని కూడా కాపాడాలని.. అదేవిధంగా రాష్ట్రంలో అనేక పశువైద్య కేంద్రాల్లో డాక్టర్లు సకాలంలో ఉండటం లేదు విధులు నిర్వర్తించడం లేదన్నారు. తక్షణమే చర్యలు తీసుకొని పక్షంలో పాడి రైతులు మరియు గొర్రెల మేకలు పెంపకందారుల సంఘం రాష్ట్ర కమిటీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆందోళన చేస్తామని రామకృష్ణ హెచ్చరించారు.

# కనకదుర్గమ్మను దర్శించుకున్న సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. సోమవారం సాయంత్రం ఇంద్రకీలాద్రికి చేరుకున్న సంచాలకులు కెఎస్ విశ్వనాథన్ కు వేద పండితులు పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేద మంత్రోచ్ఛారణలతో అంతరాలయానికి తోడుకుని వెళ్లారు. ఆలయ ప్రధాన అర్చకులు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో పూజారులు ఆశీర్వచనం అందించి అమ్మవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ కు అందించారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తాం

**-ఆలయ దాతలు కొంపల్లి భాను ప్రకాష్, కొంపల్లి అరుణ్ కుమార్**



**విజయవాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** సనాతన ధర్మ పరిరక్షణతో పాటు హిందూ ధర్మ ప్రచారానికి తన వంతు కృషి చేస్తానని ఆలయ నూతన కమిటీ సభ్యుడు కొంపల్లి భాను ప్రకాష్ తెలిపారు. సోమవారం విజయవాడలో చల్లపల్లి బంగ్లా వద్ద శ్రీ కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమం అట్టహాసంగా ఎమ్మెల్యే బోండా ఉమా ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ నూతన కమిటీ సభ్యుడు కొంపల్లి భాను ప్రకాష్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం దాతలు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఆలయానికి వచ్చే భక్తుల వద్ద, సిబ్బంది సమస్యలు తెలుసుకొని, ఆలయంలో మొదటి అంతస్తు పాలకమండలి కమిటీ సభ్యులకు రెండవ అంతస్తు దేవస్థానం కార్యాలయం కొరకు నిర్మించడానికి తమ వంతు కృషి చేశామని వెల్లడించారు. నేడు ఆలయానికి సంబంధించి సేవలను గుర్తించి ట్రస్ట్ బోర్డు సభ్యుడుగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బోండా ఉమాకి కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్టు బోర్డు సభ్యుడు పదవి తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు సేవకుడిగా ఉంటూ తన వంతు సేవలు నిస్వార్ధంగా ఆలయానికి అందిస్తానని తెలిపారు. విజయవాడకి సంబంధించి పురాతనమైన ఆలయాల్లో శ్రీ కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం ఒక్కటనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నెలిబ ఒడ బాలస్వామి, ఆలయ ఈవో సీతారామయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, కమ్మిలి రంగా, దొండపాటి శేషు బాబు, రాజనాల పవన్ కుమార్, దినేష్, నూకల సందీప్, న్యాయవాది సామినేని రాము, జనసేన పార్టీ బీసీ విభాగం నాయకులు కొమ్మవరపు భాను ప్రసాద్, రామాయణపు కోటి, కొండవీటి ఈశ్వర్, గుడిసెవ హరీష్, ఎన్డీఏ పార్టీకి సంబంధించిన కుటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడ గ్లోబల్ సిటీ కావాలన్నదే నా లక్ష్యం.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**● ప్రముఖ ఐటీ నిపుణులు న్యూ జెర్సీలో నిర్వహించిన 'మీట్ & గ్రీట్' సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాము.. కంమ్ టు ఏపీ ప్రిఫర్ గుడివాడ.. ఐటి నిపుణులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆహ్వానం.. సంస్థలు నెలకొల్పేందుకు గుడివాడలో ఉన్న అవకాశాలు వివరించిన ఎమ్మెల్యే...**



**గుడివాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** దేశ విదేశాల్లోని ఐటీ నిపుణులు ఆంధ్రప్రదేశ్ లో ఐటీ సంస్థలు నెలకొల్పేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అమెరికా న్యూ జెర్సీలోని ప్రిన్స్ స్టన్ ఐటీ సంస్థ కేంద్ర కార్యాలయంలో ప్రముఖ ఐటి నిపుణులు నిర్వహించిన మీట్ & గ్రీట్ సమావేశానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రామును ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము ఐటి సంస్థలు నెలకొల్పేందుకు గుడివాడలో ఉన్న అవకాశాలను వివరించారు. ఇప్పటికీ గుడివాడలో విజయవంతంగా ప్రిన్స్ స్టన్ సంస్థ తన కార్యాలపాలను విజయవంతంగా కొనసాగిస్తుందని సమావేశంలో ఎమ్మెల్యే రాము అన్నారు. ముందుగా ఎమ్మెల్యే రాముకు సమావేశంలో పాల్గొన్న ఐటీ నిప్పులు గౌరవ సత్కారం చేశారు. సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడు తూ సమా వేశంలో పాల్గొన్న ఐటీ నిపుణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పి.4 స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ప్రవాసాంధ్రులతో అనేక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు ఎంతో మంచి లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి.4లో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలన్న ఎమ్మెల్యే రాము.. పి 4 ప్రాధాన్యతను వివరించారు. ప్రిన్స్ స్టన్ ఐటీ సంస్థ సీఈవో రవి కారం శెట్టి మాట్లాడుతూ గుడివాడలో ఐటీ సంస్థలు నెలకొల్పేందుకు ఎమ్మెల్యే రాము అన్ని విధాలుగా తన సహకారం అందించారని తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చేందుకు స్థానికంగా నిర్వహించిన ఇంటర్వ్యూలలో ఎందరో ప్రతిభావంతులు పాల్గొన్నారనీ ఆయన చెప్పారు. మేము ఊహించిన దాని కంటే ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం, ప్రజలు మాకు ఎంతో సహకారం అందించారని రవి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు ఐటి పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# మానవతావాది గుత్తా రమేష్ కు ప్రముఖుల ఘననివాళులు

**గుడివాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ఏర్పాటు చేసి దానికి గుర్తింపు తెచ్చిన సేవాతత్పరులు గుత్తా రమేష్ అని ప్రముఖులు కొనియాడారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ శాఖ వ్యవస్థాపకుడు గుత్తా రమేష్ సంస్మరణ సభ ఐఎంఏ హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శాఖ అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి ఆధ్వర్యంలో మరియు వారి కుటుంబ సభ్యులు నిర్వర్తించే కార్యక్రమంలో భాగముగా పుర ప్రముఖుల సమక్షంలో.. ఘనంగా శ్రద్ధాంజలి నివాళులర్పించడము జరిగినది. గెస్ట్ గా వేంచేసిన మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు చేతుల మీదుగా గుత్తా రమేష్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ జరిగినది. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారు బోయిన కోటేశ్వరరావు ప్రసంగిస్తూ తమకున్న సాన్నిహిత్యాన్ని అందరితో పంచుకున్నారు. అధ్యక్షుడు దండమూడి మాట్లాడుతూ వారి గురించి వారి నిబద్ధత గురించి తెలియజేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ వేణుగోపాలరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరి రావు ఉమ్మడి కృష్ణాజిల్లా కోశాధికారి అన్నపురెడ్డి జాయింట్ గోపిరెడ్డి, లంక దాసరి ప్రసాద్, ఉమ్మడి కృష్ణాజిల్లా విద్యానిధి డైరెక్టర్ మారుతి ప్రసాద్, సెక్రటరీ నందమూరి పద్మజ, కోశాధికారి బి రాధాకృష్ణ, జాయింట్ సెక్రటరీ చలువాది వెంకట మోహన్ రావు, పిన్నమనేని రామచంద్ర రావు, శ్రీమన్నారాయణ, రమేష్ నాయుడు, గుత్తా నలిని, కాట్రగడ్డ అప్పారావు, పిఎన్వి ప్రసాద్, భాస్కర రావు లు అలాగే ప్రముఖులు పావులూరి శ్రీనివాసరావు, పావని ప్రసాద్, చింతలూరి సత్యనారాయణ, గుత్తా రాంప్రసాద్ కార్యవర్గ సభ్యుడు గంట చంద్రశేఖర రావు కోన రామారావు, పూర్ణేంద్ర, ఇందిరా దేవి, హనుమాన్ జంక్షన్ మానవతా సభ్యులు, విజయవాడ ప్రెసిడెంట్ లాయర్ రాము సెక్రెటరీ సాంబ శివరావు ఇతర మానవతా సంఘాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.



# షాహై నూర్ జెండా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గ్యార్మి షరీఫ్ వేడుకలు..



**గుడివాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన గార్మి షరీఫ్ (జండాల పండుగ) ను గుడివాడ పట్టణం 11 వ వార్డ్ నందు షాహై నూర్ జెండా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో మత పెద్దల తో కలిసి పాల్గొన్న టిడిపి, జనసేన నాయకులు.. గుడివాడ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు, ఎమ్ఎల్ఏ వెనిగండ్ల రాము లకు టిడిపి మైనార్టీ నాయకులు గార్మి షరీఫ్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు మాట్లాడుతూ షాహై నూర్ జెండా కమిటీ ఆధ్వర్యంలో గార్మి షరీఫ్ అనేది ముస్లింలు ఘనంగా జరుపుకునే ఒక పండుగ. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి గార్మి షరీఫ్ జండా ఊరేగింపు నిర్వహిస్తారు. ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో గ్యార్మి షరీఫ్ పండగను ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇంత ఘనంగా 11వ వార్డ్ నందు నిర్వహించినందుకు సాహే నూర్ జెండా కమిటీ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చేకూరు జగన్మోహనరావు, లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, వెనిగండ్ల చిన్ని, బూరగడ్డ శ్రీకాంత్, కడియాల గణేష్, సునీల్, చిన్న, పోలాసి ఉమా మరియు టిడిపి మైనార్టీ నాయకులు ఇబ్రహీం, జానీ షరీఫ్, మున్వార్, మౌలాలీ, రఫీ, మోబిన్, కార్ రఫీ, సయ్యద్ గఫార్, జనసేన నాయకులు వేమూరి త్రినాథ్, పడాల పూర్ణ, ఇమ్మిడిశెట్టి భాను, కమిటీ సభ్యులు యసీన, బాబులా, అబిలా, ఘనీ, సలీం, ఇరాన్, హాజీ, సర్ధార్ తదితరులు పాల్గొన్నారు.

# వేలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలం, వేలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990 - 91 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పుష్పగుచ్ఛాలు అందించి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా సుమారు రూ. 1 లక్ష రూపాయలతో మెయిన్ గేటు తయారు చేయించి, పాఠశాల ప్రధాన ముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేశారు. తమ తోటి మిత్రులు, చదువు చెప్పిన గురువులతో గత స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. 1990 -91 విద్యా సంవత్సర పూర్వ విద్యార్థులు రూ. 2 లక్షలతో పాఠశాలకు మౌలిక సదుపాయాలు, క్రీడా పరికరాలు, గ్రంథాలయంలో అవసరమైన పుస్తకాలు, బీరువారులు, ఇతర సదుపాయాలు సమకూర్చారు. వేలేరు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని వివిధ వృత్తుల్లో, పలు ప్రాంతాల్లో స్థిరపడిన తాము మున్ముందు కూడా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు అక్కినేని రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మంచి విద్యార్థులు వేల కట్టలేని కోట్ల సంపద అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలోకి వెళ్లినా మావద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు గౌరవప్రదంగా, వివాదరహితంగా ఉండటం గర్వించదగిన విషయం అన్నారు. ఎలాంటి ఆవేశాలు, భేషజాలకు పోకుండా జీవితాన్ని సాఫీగా సాగేలా చూసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆట, పాటలు, క్రీడలతో సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే విజయ్, వ్యాయామ ఉపాధ్యాయిని, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోటరీ & ఐఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో సిపిఆర్ అవగాహన సదస్సు



**గుడివాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** స్థానిక ఐఎంఏ హాల్లో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సంయుక్త ఆధ్వర్యంలో సీపీర్ (కార్డియో పలమనరి రీసక్సిటేషన్) పై అవగాహనా సధస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంకురా హాస్పిటల్ విజయవాడ నుండి డా పి. అనురూప, డా వి. నాగరాజా ప్రైవేట్ హాస్పిటల్స్ స్టాఫ్ కి 60మందికి సీపీర్ గురుంచి అవగాహన కలగజేశారు. తరువాత సర్టిఫికెట్స్ పంపిణి చేశారు. ఈ క్రమంలో గుడివాడ ఐఎంఏ అధ్యక్షులు డా॥ మాగంటి శ్రీనివాస్, ప్రముఖ వైద్యులు డా పి వంశీ లు సిపిఆర్ శిక్షణ పై మాట్లాడుతూ కరోనా తర్వాత గుండె సంబంధిత మరణాలు పెరిగాయని, ఈ మధ్యకాలంలో ఒక ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థి క్రికెట్ ఆడుతూ మరణించారని, విద్యార్థుల్లో సిపిఆర్ మీద అవగాహన ఉండుంటే ఆ విద్యార్థికి ప్రాణ బిక్ష లభించేదని, వివిధ రంగాలకు చెందిన వారు, పౌరులు, ఆర్ ఎం పి ఎం పి వైద్యులు సిపిఆర్ మీద అవగాహన కలిగి ఉండటం ద్వారా అటువంటి మరణాలను నివారించవచ్చునని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ యలమంచిలి నాగేశ్వరావు, సెక్రటరీ. గుళ్లపల్లి కిరణ్ బాబు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్లపూడి రమణ మూర్తి, పాస్ట్ ప్రెసిడెంట్స్ కె వెంకటేశ్వర రావు, పి చంద్రశేఖర రావు, బి శంకర రావు, పి రామకృష్ణ, డా ఎం శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస చౌదరి, ఏజే ప్రసాద్, బి రామారావు, పి వి ఆర్ రెడ్డి, కె శ్రీనివాస్ సాగిరాజు ఉదయభాస్కర రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన భక్తులు..





**పెనుగంచిప్రోలు,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీతిరుపతమ్మ అమ్మ వారి ఆలయానికి తెలుగు రాష్ట్రాని భక్తులు శనివారం రాత్రి కే వివిధ వాహలాల్లో ఆలయానికి చేరుకున్నారు. ఆదివారం తెల్లవారు జామునుండే భక్తులు మున్నేటి లో స్థానాలు అసరించి పాల పొంగలు పొంగించు కొన్ని పిల్లాపాపలతో శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని దర్శించు మొక్కులు తీర్చుకున్నారు.. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ఆలయ కార్యనిర్వాహధికారి కిశోర్ కుమార్ పర్యవేక్షణ చేశారు..

# సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం దగ్గర మందుగుండు సామగ్రి విక్రయాలకు అనుమతి ఇవ్వరాదని కలెక్టరుకు వినతి

**కాకినాడ రూరల్,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** ఇంద్రపాలెం గ్రామంలో గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం పక్కన గల ఖాళీ స్థలములో దీపావళి సామాన్లు (మందుగుండు సామగ్రి) తాత్కాలిక విక్రయాలకు అనుమతి ఇవ్వరాదు అని ప్రజా సమస్యలు పరిష్కార వేదిక లో అధికారులకు కాకినాడ రూరల్ ప్రజలు పిర్యాదు చేశారు.ఈ ప్రాతంలో సబ్ స్టేషన్ ,గృహ సముదాయాలు, బహుళ అంతస్తుల భవనాలు,అత్యధిక జన సంచారం గల ప్రదేశం కావున దీపావళి సామాన్లు విక్రయం జరుపుటకు అనుమతిని ఇవ్వరాదని, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం గ్రామంలో జరిగిన సంఘటన అనంతరం తామంతా భయబ్రాంతులకు గురవుచున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ,ఎస్పీ రాయవరం ఘటన పై జరిగిన ప్రెస్ మీట్ గృహ సముదాయాల మధ్యన ఏవిధమైన దీపావళి సామాన్లు విక్రయాలు గానీ నిల్వలు గాని చేయకూడదని పత్రికా ముఖంగా చెప్పి ఉన్నారని,కావున మా యొక్క విన్నపములను పరిగణలోకి తీసుకుని మా గృహముల మధ్య దీపావళి సామాన్లు విక్రయం జరుపుటకు అనుమతించరాదని వారు కోరారు.

# విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేనికి రాష్ట్ర శ్రేష్ఠ విద్యా సేవా పురస్కారము..



**గుడివాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గుంటూరు ఎన్టీఓ'స్ ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రాటిక్ గుంటూరు వారు ఏర్పాటు చేసిన గురుదేవోభవ కార్యక్రమం లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజా చే రాష్ట్ర శ్రేష్ఠ విద్యా సేవా పురస్కారం తో సన్మానం జరుపబడినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రాటిక్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహనరావు, కృష్ణా జిల్లా అధ్యక్షులు పుట్టి రామచంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు కి అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శ్రేష్ఠ విద్యా సేవా పురస్కారం పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యావికాస్ ప్రైమరీ మరియు హైస్కూల్ హెడ్ మాస్టర్స్ ఆశీర్వాదం, నాగమల్లేశ్వర రావు మరియు ఉపాధ్యాయులు, చిన్నారులు వారి తల్లిదండ్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

# శరన్నవరాత్రుల అన్నసమరాధన ప్రారంభించిన.. సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి



**గుడివాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** స్థానిక 31 వ వార్డు రైల్వే స్టేషన్ రోడ్డులో శ్రీ కనకదుర్గమ్మ భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు వైభవంగా ముగియడంతో శాంతి నిమిత్తం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నవరాత్రుల అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి భక్తులకు అన్న సమారాధనను ప్రారంభించారు. 14వ వార్షిక శరన్నవ రాత్రుల అన్న సమారాధనల కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పిన్నమనేని బాబ్జి హర్షం వ్యక్తం చేశారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా జీవించాలని బాబ్జి ఆకాంక్షించారు. 2వేల మందికి సమారాధన ఏర్పాట్లు చేసామని కమిటీ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, వెనిగండ్ల రామకృష్ణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, 31వ వార్డు పెద్దలు బొంబాయి శ్రీను, వెంకట్రావు, చింతపల్లి ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి చలసాని శౌరి బాబు, చింత నాని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన అధికారులకు సన్మానం



**విజయవాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** పదోన్నతి పొందిన అధికారులకు సన్మానం విధుల పట్ల నిబద్ధత, అంకితభావం, విషయ పరిజ్ఞానం వంటి క్వాలిటీస్ తో సుబ్రహ్మణ్యేశ్వర రావు, నాగేశ్వరావులు అసిస్టెంట్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్లుగా పదోన్నతి పొందడం హర్షనీయమని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్ డివిజనల్ కార్యదర్శి ఆమంచి వెంకటేశ్వరావు అన్నారు. సి అండ్ డబ్ల్యూ మెకానికల్ డిపార్ట్మెంట్లో సీనియర్ సెక్షన్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తూ నేడు పదోన్నతి పొందడంతో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్ సిఅండ్ డబ్ల్యూ హెడ్ క్వార్టర్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సెక్షన్ ఇంజనీర్లుగా చేసిన సేవలను కొనియాడారు భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. బ్రాంచ్ కార్యదర్శి కర్నూల్ సుకుమార్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన అధికారులు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి కర్నూల్ సుకుమార్, కార్యవర్గ సభ్యులు ఆకుల హైమావతి, మణికుమార్, సుబ్రహ్మణ్యం, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రవికుమార్, జోనల్ మహిళా కో ఆర్డినేటర్ రాధిక సుప్రియ , అన్వరున్నీసా బేగం, వెంకటేశ్వరరావు, పాండు తదితరులు పాల్గొన్నారు.



తులసి నగర్ కమిటీ హాల్ దగ్గర ఐదు సంవత్సరాలు లోపల పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో యూపీహెచ్సీ, ఈసిఐ మాధవి,. ఆశా సిహెచ్ జ్యోతి మరియు స్థానిక నాయకులు ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్, నర్సింగరావు (బాబన్న) మల్లేష్ మరియు మిగతా సభ్యులు పాల్గొన్నా చిత్రం

**-హైదరాబాద్,అక్టోబరు 13 (వార్తాప్రభ) :**

# నిరుపేద కుటుంబానికి మానవతా శాఖ ఆర్థిక సాయం



**గుడివాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** కలిదిండి మండలం, గుర్వాయి పాలెం గ్రామానికి చెందిన నిరుపేద అయిన కమతం రంగారావు కుమారుడు యేసు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుచు ఆదివారం మరణించినారు. ఈ విషయము కలిదిండి మానవత శాఖ వారికి తెలియపర్చగా ఆ కుటుంబానికి రూ. 5000/- లు మట్టి ఖర్చుల నిమిత్తం అందజేసినారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ పేటేటి వివేకానంద, జిల్లా జాయింట్ సెక్రటరీ గోదావరి సత్యనారాయణ, గౌరవ డైరెక్టర్ మారుబోయిన రత్నారావు, అధ్యక్షులు నూకల శ్యామల రావు గుప్తా, ఉపాధ్యక్షులు కలిదిండి ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు దాసరి క్రాంతి, ఆ కుటుంబమునకు ధైర్యం చెప్పి ఓదార్చినారు.

# ఎ.ఎన్.ఆర్. వజ్రోత్సవ నిర్వహణ కమిటీ ఏర్పాటు

**గుడివాడ,అక్టోబరు 13 (వార్తాప్రభ) :** డిసెంబర్ 16, 17, 18 వ తేదీలలో జరుగు అక్కినేని నాగేశ్వరరావు కళాశాల డైమండ్ జూబ్లి (వజ్రోత్సవాలు) ఉత్సవాలను విజయవంతం చేయడానికి నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షులుగా కె.ఎస్. అప్పారావు, చైర్మన్‌గా కొల్లి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌గా పర్వతనేని కృష్ణ ప్రసాద్, కార్యదర్శిగా డాక్టర్ సూరపనేని శ్రీనివాస రావు, కోశాధికారిగా పునుకొల్లు రాజభూషణరావు, సభ్యులుగా ఉపద్రష్ట రామస్వామి శాస్త్రి, ఎల్.ఆర్.కె. ప్రసాద్, బొప్పన రామకుటుంబరావు, డాక్టర్ పి.జె.ఎస్.కుమార్, కొల్లి రమణ కుమార్ ఉంటారని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు తెలియజేసారు.

